నవతెలంగాణ 1
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
మంగళవారం | మార్చి 05, 2024 | www.navatelangana.com

పరీక్ష మెటీరియల్ అందజేత



నవతెలంగాణ -చిట్యాలటౌన్

మండలంలోని చిన్నకాపర్తి గ్రామ జెడ్పీహెచ్ఎస్‌లో పదోతరగతి విద్యార్థులకు పరీక్షా సామగ్రిని ఆసరా స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో సంస్థ అధ్యక్షుడు మేడి హరికృష్ణ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక,ఉన్నత పాఠశాల స్థాయిలో విజ్ఞానాన్ని పెంపొందించుకోని అనుకున్న లక్ష్యాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సైదానాయక్ , ఉపాధ్యాయులు బాలయ్య, ఇమామ్ముద్దిన్,అశ్రఫ్ అలీ,జ్యోతి,జానకిరాములు,నవనీత,శ్రీలత, సంస్థ సభ్యులు ఎల్లాచారి, లింగస్వామి, అర్జున్,రాజు,లెనిల్, తదితరులు పాల్గొన్నారు.

ఈపీఓఎస్ ద్వారానే ఎరువులను అమ్మాలి

నవతెలంగాణ- కేతపల్లి



ఎరువుల దుకాణదారులు ఎరువులను ఈపీఓఎస్ ద్వారానే అమ్మకాలు జరపాలని నకిరేకల్ సహాయ వ్యవసాయ సంచాలకులు రామారావు నాయక్ అన్నారు. సోమవారం మండలంలోని గుడివాడ గ్రామంలో ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. గుడివాడ గ్రామములలో ప్రస్తుతం యాసంగి 2023-24 లో సాగుచేస్తున్న వరి పొలాలను సందర్శించి ప్రస్తుతం తీసుకోవలసిన సస్య రక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి పురుషోత్తం ఏఈఓ వీరేష్, రైతులు పాల్గొన్నారు.

నందికొండలో...
తాగునీటి కష్టాలు



- రోజులు గడుస్తున్నా తీరని తాగునీటి కష్టాలు
- నీటి సమస్యను పరిష్కరించాలని వేడుకోలు
- ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా
- పట్టించుకోని అధికారులు,పాలకులు

నవతెలంగాణ-నాగార్జునసాగర్

వేసవి కాలం వచ్చిందంటే చాలు చాలా ప్రాంతాలలో మంచినీటి కోసం ఏకంగా యుద్దాలు చేయాల్సిన పరిస్థితి. బిందెడు నీటి కోసం గంటల తరబడి ట్యాంకర్ల కోసం ఎదురుచూసి, అడ్డొచ్చిన వారిని పక్కకు తోసి, ఇలా మంచినీటి కోసం మహా నీటి యజ్ఞమే చేయాల్సి వస్తోంది. నందికొండ మున్సిపాలిటీ లోని కాలనీల్లో వేసవి వచ్చిందంటే చాలు తాగునీటి కష్టాలు వర్ణనాతీతం. నందికొండలోని కాలనీలకు మంచినీరు సరఫరా చేసే మోటార్లు కాలిపోవడంతో వారం రోజులుగా మంచి నీరు రాక స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.రోజులు గడుస్తున్న తాగునీటి కష్టాలు రోజు రోజుకు మరింతగా పెరుగుతున్నాయి. సరైన నీటి సరఫరా లేక తాగేందుకు గుక్కెడు నీరు లేక కాలనీవాసులు విలవిల్లాడుతున్నారు. నాగార్జునసాగర్‌లో ఉన్న కాలనీలోని ఇళ్లకు కనీసం తాగునీరు సరఫరా చేయకుండా కిలో మీటర్ల దూరంలో ఉన్న హైదరాబాద్‌కు తాగునీటి కోసం కోట్లాది రూపాయలు వెచ్చించి నీటిని తరలిస్తున్నారని వాపోయారు.కాలిపోయిన మోటార్లను వెంటనే మరమ్మతులు చేపట్టాలని,స్పేర్లో మరోక మోటార్ ఉంటే మంచినీటి సమస్య ఉండేది కాదని స్థానికులు వాపోతున్నారు.ప్రతిఏడాది ఇదే సమస్య వస్తుంది తప్ప శాశ్వతంగా పరిస్కారం దొరకటంలేదని ఎన్నోసార్లు అధికారులకు విన్నవించుకున్నా ఫలితం లేకుండా పోయిందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల్లో ఏ కష్టాలు వచ్చినా ఎలాంటి ఇబ్బందులు కలిగిన వెంటనే తమ దృష్టికి తెస్తే పరిష్కారం చేస్తామని తప్పుడు సలహాలు ఇవ్వడం తప్ప చేసిందేమీలేదన్నారు.పైలాన్ కాలనీలోని 8వ వార్డులో తాగునీటి సమస్య అధికంగా ఉండటంతో వాటర్ ట్యాంకర్ ద్వారా స్థానిక కౌన్సిలర్ అన్నపూర్ణ ప్రజల కష్టాలను తీరుస్తున్నారు. దీంతో తమ అవసరానికి సరిపోయేలా నీరు దొరుకుతుందో లేదోనని పోటీ పడి మరీ నీటిని పట్టుకుంటున్నారు. ఈ నీటి కోసం వీరు పడే కష్టం ఓ యుద్ధమే తలపిస్తుంది. అరుపులు, కేకలతో ఆ ప్రాంతమంతా మార్మోగుతుంది.ఇప్పటికైనా అధికారులు పాలకులు స్పందించి నీటి కష్టాలను తీర్చాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేస్తున్నాం...
అన్నపూర్ణ,కౌన్సిలర్

నీటి సరఫరా చేసే మోటార్లు మరమ్మతులకు గురికావడంతో 8,10వ వార్డులలో తాగునీటి సమస్య నెలకొంది. వార్డు ప్రజల అవసరాలకు అనుగుణంగా మున్సిపాలిటీ ట్యాంకర్ , ప్రైవేట్ ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నాం.

విద్యార్థినులపై హెచ్ఎం, ఉపాధ్యాయుడు లైంగిక వేధింపులు

- పాఠశాల వద్ద తల్లిదండ్రుల ఆందోళన
- విధుల నుండి తొలగించాలని డిమాండ్
- విచారణ చేస్తున్నాం :ఎంఈఓ, ఎస్ఐ
- కలెక్టర్‌కు నివేదిక :డీఈఓ



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

విద్యార్థినుల పై ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయుడు అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడనే ఆరోపణలతో విద్యార్థినుల తల్లిదండ్రులు నల్లగొండ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమీపంలో గల డైట్ ప్రాథమిక పాఠశాల ఎదుట ఆందోళన చేశారు. వివరాల్లోకి వెళితే ... జిల్లా కేంద్రంలోని డైట్ పాఠశాలలో నాలుగు, ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థినులను అదే పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయుడు పది రోజుల నుండి విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని విద్యార్థినుల తల్లిదండ్రులు సోమవారం పాఠశాల ఎదుట ఆందోళన చేశారు. ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయుని పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. విషయంపై తల్లిదండ్రులు నల్లగొండ ఎంఈఓ అరుంధతికి ఫిర్యాదు చేయగా విచారణకు వచ్చిన ఎంఈఓ వివరాలను వెల్లడించారు. విద్యార్థినుల పట్ల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయుడు అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని విద్యార్థినుల తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు విచారణ చేస్తున్నాం. విషయాన్ని డీఈఓ కు తెలియపరుస్తాం అని పేర్కొన్నారు. అయితే ఇతరుల ద్వారా సమాచారం అందుకున్న టూ టౌన్ పోలీసులు పాఠశాల వద్దకు వచ్చి విచారణ నిమిత్తం వారు ఇరువురిని స్టేషన్‌కు తరలించారు.

పిల్లల ద్వారానే మాకు తెలిసింది...
విద్యార్థినుల తల్లిదండ్రులు

విషయం పిల్లల ద్వారానే మాకు తెలిసింది. పది రోజుల నుండి అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారని చెప్పారు. విషయాన్ని టీచర్లకు చెబితే పట్టించుకోలేదని మాకు చెప్పారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలి. చదువు చెప్పే గురువులే ఇలా తప్పు చేస్తే ఎలా. ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు ఆడపిల్లలను బయటికి పంపాలంటేనే భయమేస్తుంది.

ఇప్పటికైతే ఫిర్యాదు అందలేదు..
టూటౌన్ ఎస్ఐ నాగరాజు

ఇతరుల ద్వారా మాకు సమాచారం అందింది. ఇప్పటివరకు ఎవరు కూడా మాకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయలేదు. విద్యార్థులతో మాట్లాడాం. పై అధికారుల ఆదేశానుసారం విషయంపై పూర్తిస్థాయి విచారణ చేసి వివరాలను వెల్లడిస్తాం. అక్కడ ఉపాధ్యాయుల మధ్య బేధాభిప్రాయాలు ఉన్నట్లు తెలిసింది. విషయంలో కుట్ర కోణం దాగి ఉందేమోననే కోణంలోనూ విచారిస్తున్నాం.

కలెక్టర్ ఆదేశానుసారం...
డీఈఓ బిక్షపతి

సంఘటనపై ఎంఈఓ, డైట్ కళాశాల ప్రిన్సిపాల్‌తో మొదట విచారణ చేయించాం. ఆ తర్వాత మళ్లీ ఏడి, సూపరింటెండెంట్ లతోను విచారణ చేయించాం. వారు పిల్లల దగ్గర నుండి స్టేట్మెంట్ రికార్డ్ చేశారు. సంఘటనకు సంబంధించిన విచారణ రిపోర్టును జిల్లా కలెక్టర్ కు పంపిస్తున్నాను. కలెక్టర్ ఆదేశానుసారం వారిపై చర్యలు ఉంటాయి.

అర్జీలను జాప్యం లేకుండా పరిష్కరించాలి

- కలెక్టర్ హరిచందన దాసరి



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ప్రజావాణి ద్వారా స్వీకరించిన అర్జీలను జాప్యం లేకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన అన్నారు.ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఆమె అర్జీలను స్వీకరించారు.అర్జీల స్వీకరణ అనంతరం ఆమె జిల్లా అధికారులతో మాట్లాడుతూ ఎప్పటి ఫిర్యాదులు అప్పుడే పరిష్కరించాలని సూచించారు. దానివల్ల దరఖాస్తుదారులకు మేలు కలుగుతుందని అన్నారు.ముఖ్యంగా నిర్దేశించిన సమయంలోగా పరిష్కరించాల్సిన అర్జీలకు ప్రాధాన్యత ఇచ్చి వాటి పరిష్కారం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. జిల్లా స్థాయితో పాటు, కిందిస్థాయి అధికారులు సైతం ఫిర్యాదుల పరిష్కారంలో చొరవ చూపాలని తెలిపారు. కొన్ని ఫిర్యాదుల పరిష్కారం లో భాగంగా జిల్లా అధికారులను తన దగ్గరకు పిలిపించుకొని వాటి పరిష్కారానికి జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకున్నారు. రెవెన్యూ కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా రెవిన్యూ అధికారి డి. రాజ్యలక్ష్మి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

పీఎం విశ్వ కర్మ పథకానికి లబ్దిదారులు దరఖాస్తు చేసుకునేలా చూడాలి

ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం కింద ఎక్కువ మంది లబ్దిదారులు దరఖాస్తు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన అన్నారు. సోమవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రధానమంత్రి విశ్వకర్మ పథకంపై జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా మత్స్యశాఖ, ఎస్సి, ఎస్టి, బీసీ కార్పొరేషన్లు తదితర శాఖల ద్వారా చేతివృత్తుల వారికి ఇచ్చే యూనిట్లకు సంబంధించి వారికి అవగాహన కల్పించి మరింత ఎక్కువ మంది దరఖాస్తు చేసుకునేలా చూడాలని అన్నారు. ముఖ్యంగా ఆయా శాఖల అధికారులు ఈ విషయంలో సంబంధిత చేతి వృత్తుల వారికి విస్తృతంగా తెలియచెప్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా రెవెన్యూ అధికారి డి. రాజ్యలక్ష్మి, స్పెషల్ కలెక్టర్ నటరాజ్ జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షల్లో 26 మంది గైర్హాజరు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం సోమవారం జరిగిన గణితం బోటనీ పొలిటికల్ సైన్స్ పరీక్షలకు 26 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 170 మంది విద్యార్థులకు గాను 9 మంది విద్యార్థులు గైరాజరై 161 మంది విద్యార్థులు పరీక్ష రాసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎండి ఇస్మాయిల్ పేర్కొన్నారు. అదేవిధంగా మండల పరిధిలోని చిన్న నారాయణపురం గ్రామంలో గల బాలికల గురుకుల కళాశాలలో 256 మంది విద్యార్థులకు 17 మంది విద్యార్థులు గైరాజరై 239 విద్యార్థులు పరీక్షలు రాసినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ టి రమ పేర్కొన్నారు.

దయనీయమైన పరిస్థితుల్లో రైతాంగం

- ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి
- సాగర్ ఎడమకాలువ, ఏఎంఆర్పి ద్వారా కొంతమేర పంటలను కాపాడవచ్చు
- ప్రభుత్వం స్పందించకుంటే రైతులకు ఆత్మహత్యలే శరణ్యం
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి



నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఎటు చూసినా కరువు విలయ తాండవం చేస్తోంది.. బోర్లు ఇంకిపోయాయి.. చెరువులు ఎండిపోయాయి...బోర్లను ఆధారంగా చేసుకుని పంటలు వేసుకున్న రైతులు తీవ్రంగా నష్టపోయి ఇబ్బందులు పడుతున్నారు...40 నుండి 50 శాతం పంటలు చేతికి వచ్చే సమయంలో ఎండిపోతున్నాయి. ..దయనీయమైన, దిక్కుతోచని స్థితిలో ఉన్న రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. కరువుతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ హరిచందన దాసరికి సీపీఐ(ఎం) బృందం వినతి పత్రం అందజేసింది. ఈ సందర్భంగా జూలకంటి రంగారెడ్డి, ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ పంటలకు నీళ్ళ లేక బోర్లు వేయించుకున్న కూడా నీళ్ళు అందే పరిస్థితి లేదన్నారు. నాగార్జునసాగర్ ఎడమకాలువ ద్వారా నీటిని విడుదల చేసి చెరువులు నింపితే కొంతమేర పంటలను కాపాడుకోవచ్చు అన్నారు. అదేవిధంగా ఎస్ఎల్బీసీ ద్వారా చెరువులను నింపితే నల్లగొండ, దేవరకొండ, నకిరేకల్ ప్రాంతాలలో పంటలు కాపాడుకోవచ్చని పేర్కొన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం నీటి విడుదలకు ముందుకు రావడం లేదని ఆరోపించారు. ఉన్న పరిస్థితులలో ప్రభుత్వ యంత్రాంగం కదిలి రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు బృందాలుగా ఏర్పడి పంట నష్టం ప్రాంతాలలో పర్యటించి నష్టం వివరాలను అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక పంపాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే రైతులు కోలుకోలేని పరిస్థితి ఉందని కలెక్టర్ కు వివరించారు.విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి కూడా తీసుకువెళ్లాలని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో రైతుల పరిస్థితి ఇదే విధంగా ఉందని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవడానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత నాలుగైదు రోజుల క్రితం మిర్యాలగూడ, నకిరేకల్ లో సోమవారం నల్లగొండలోని కొన్ని ప్రాంతాలలో పర్యటించినట్లు తెలిపారు. రైతులు యాసంగిలో సగం పంటలనే పెట్టారు.ఆ సగంలో సగం ఎండిపోయాయి.ఆపంట కూడా చేతికొస్తుందో రాదో అని రైతులు ఆందోళనలో ఉన్నారని ఆవేదన చెందారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటే తప్ప రైతులు అప్పుల బారి నుండి బయటపడే పరిస్థితి లేదని అన్నారు. స్వామినాథన్ కమిషన్, భూపేష్ సింగ్ కమిటీ సిఫార్సుల ఆధారంగా రైతాంగాన్ని ఆదుకోవాలని లేదంటే ఆత్మవిశ్వాసాన్ని కోల్పోయిన రైతులు ఆత్మహత్యలకు పాల్పడే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు కందాల ప్రమీల, సయ్యద్ హశం, పాలడుగు నాగార్జున, ప్రభావతి, వి. వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు ఎండి. సలీం, పి. నర్సిరెడ్డి, కుంభం కృష్ణారెడ్డి, తుమ్మల పద్మ, వరలక్ష్మి, పాదూరి గోవర్ధని తదితరులు పాల్గొన్నారు.

సంప్రదాయ చేతి వృత్తుల వారిని ప్రోత్సహించాలి

- ఎంపీడీఓ మోహన్ రెడ్డి



నవతెలంగాణ-పెద్దవూర

సంప్రదాయ చేతి వృత్తులవారిని, హస్త కళాకారులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తూ.. వారిని ఆర్థికంగా బలోపేతం చేయాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకంపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలని ఎంపీడిఓ వర్కాల మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని ఎంపీడీఓ కార్యాలయం లో జరిగిన కార్యదర్శులకూ నిర్వహించిన సమీక్షా సమావేశం లో మాట్లాడారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతానికి చెందిన అర్హులైన ప్రతిఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకునేలా విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. లబ్దిదారులు మీ సేవ కేంద్రాలు లేదా గ్రామపంచాయతీ కార్యాలయాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ కోసం ఆధార్ కార్డు, మొబైల్ నెంబర్, బ్యాంకు వివరాలతో పాటు రేషన్ కార్డు వంటి పత్రాలను సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో కార్యదర్శులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌కో డీఈ బదిలీ

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ సబ్ డివిజన్ ట్రాన్స్‌కో డీఈ ఆనంతుల వెంకటేశ్వర్లు సోమవారం బదిలీ అయ్యారు. సబ్ స్టేషన్ల నిర్వహణలో నిర్లక్ష్యంతో పాటు సాగుకు అప్రకటిత విద్యుత్ కోతలు విధించిన ఆరోపణలు నేపథ్యంలో శాఖఉన్నతాధికారులు వారం రోజుల క్రితం సరెండర్ చేశారు. సోమవారం వెంకటేశ్వర్లు పై అధికారికంగా బదిలీ వేటు పడింది. ఈ మేరకు సిఎండి రిజ్వి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీచేశారు.

ఎంజీయూ అడిషనల్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్‌గా సంధ్యారాణి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం పరీక్షల విభాగంలో అడిషనల్ కంట్రోలర్‌గా కంప్యూటర్ సైన్స్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డి.సంధ్యారాణిని ఉపకులపతి ఆచార్య గోపాల్‌రెడ్డి ఆదేశానుసారం నియమస్తూ రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ బాధ్యతలో ఏడాది పాటు సంధ్యారాణి సేవలు అందించనున్నారు. తన నియామకం పట్ల ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి , ప్రిన్సిపాల్ ఆచార్య రేఖ ఇతర అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యుత్ లైన్‌మెన్లకు ఆత్మీయ సన్మానం

నవతెలంగాణ-మిర్యాలగూడ



జాతీయ లైన్‌మెన్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం మిర్యాలగూడ విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలో పని చేస్తున్న పలువురు లైన్ మెన్ లను లయన్స్ క్లబ్ మిర్యాలగూడ, రైస్ మిల్లర్స్ అసోషియేషన్ ల ప్రతినిధులు ఆత్మీయ సన్మానం చేశారు. ప్రజలకు మెరుగైన విద్యుత్ అందించడంలో లైన్ మెన్ ల పనితీరు స్ఫూర్తిదాయకమని, వారిని విద్యుత్ శక్తి మాన్ లుగా కీర్తించారు. కార్యక్రమంలో మిలర్స్ ప్రతినిధులు కర్నాటి రమేష్, వెంకటరమణ చౌదరి, సంతోష్ రెడ్డి లతో పాటు సన్మానగ్రహీతలు మారం శ్రీనివాస్, సోమాచారి, రామచందర్, శ్రీరాములు, మోతిలాల్, జనార్ధన్, సీతారాములు, నరేందర్ రెడ్డి, శ్రీధర్, చాంద్ పాషా, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై సమగ్ర విచారణ చేపట్టాలి

- మున్సిపల్ సమావేశంలో పలువురు కౌన్సిలర్లు డిమాండ్
- వాడీవేడిగా మున్సిపల్ సాధారణ సమావేశం

నవతెలంగాణ-నల్గొండటౌన్



రెండేళ్లల్లో పురపాలికల్లో చేపట్టిన సుందరీకరణ పనులు, హరితహారం, కౌన్సిల్ అనుమతి లేకుండా చేపట్టిన అభివృద్ధి పనులుపై సమగ్ర విచారణ చేపట్టాలని పలువురు కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని మున్సిపల్ సమావేశ మందిరంలో పుర చైర్మెన్ బుర్రి శ్రీనివాస్ డ్డి అధ్యక్షతన జరిగిన సాధారణ సమావేశం వాడి వేడిగా జరిగింది. పలు అంశాలపై సభ్యులు సుదీర్ఘంగా చర్చించారు. ప్రధానంగా గత రెండేళ్లల్లో పురపాలికల్లో చేపట్టిన సుందరీకరణ పనులు, హరితహారం, కౌన్సిల్ అనుమతి లేకుండా చేపట్టిన అభివృద్ధి పనులుపై సమగ్ర విచారణ చేపట్టాలని పలువురు కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా చైర్మెన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ చట్ట విరుద్ధంగా అనవసరంగా నిధులను ఖర్చులు చేశారన్నారు. చర్లపల్లి అర్బన్ పార్కు, సమీకృత మార్కెటు నిర్మాణాలకు కౌన్సిల్ అనుమతి కంటే అదనంగా రెండు రెట్లు నిధులు ఖర్చు చేశారని వాటిని తిరిగి కౌన్సిల్ అనుమతి తీసుకోలేదన్నారు. ఇష్టారాజ్యంగా నిధులు కేటాయించడం వెనుక అవినీతి అక్రమాలు చోటు చేసుకున్నాయన్ని తెలిపారు. హరితహారంలో అవినీతి చోటు చేసుకుందన్నారు. అత్యవసర పనుల పేరుతో కొటేషన్లతో నిధులను కొల్లగొట్టారని ఆరోపించారు తప్పు చేసిన అధికారులను వదలమని హెచ్చరించారు కలెక్టర్, మంత్రి కోమటిరెడ్డి దృష్టికి తీసుకుపోయి అవసరమైన విచారణ చేయిస్తామన్నారు. కౌన్సిలర్ బయ్యంబేగ్ మాట్లాడుతూ గ్రీన్ బడ్జెటులో సునూరు రూ. 4 కోట్లకు పైగా అవినీతి చోటు చేసుకున్నాట్లు ఆరోపించారు హైదరాబాద్ రోడ్డులో చెట్లకు రింగులు పెట్టినందుకు సుమారు రూ.25 లక్షలు ఖర్చు చేశారన్నారు. గౌడలకు బొమ్మలు వేసి నిధులు దోచి పెట్టారన్నారు. దేశ సంపదను ఈస్టిండియా కంపెనీ దోచుకుపోయినట్లు, సిద్ధిపేట గుత్తేదారులు అందినంత మేరకు పురపాలికలో నిధులు దండుకుపోయారని చెప్పారు కొన్ని పనులకు క్యూసీలు లేకుండా, ప్రీ-అడిటు లేకుండా బిల్లులు చెల్లించారని, తర్వాతనే ఆడిటు చేయించాడన్నారు. బిజెపి ఫ్లోర్లెడర్ బండారు ప్రసాద్ మాట్లాడుతూ కౌన్సిల్కు సంబందం లేకుండా చేపట్టిన పనుల్లో అవినీతిపై విచారణ చేయించాలని డిమాండ్ చేయించారు. పుర వైస్ చైర్మన్ రమేష్ గౌడ్ మాట్లాడుతూ కౌన్సిలర్ల డిమాండ్ మేరకు కౌన్సిల్ దృష్టికి రాని పనులపై కలెక్టరు. మంత్రి కోమటిరెడ్డి దృష్టికి తీసుకుపోయి తదుపరి అవసరమైన విచారణ చేయించాలన్నారు సమావేశంలో కమిషనర్ సయ్యద్ ముస్తాబామ్మద్, ఈఈ రాములు, ఏసీపీ నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నీటి ఎండడి లేకుండా చూడాలి

- ఎంపీపీ సూది రెడ్డి నరేందర్ రెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో నీటి ఎండడి లేకుండా క్లస్టర్ ప్రత్యేక అధికారులు పంచాయతీ కార్యదర్శులు కృషి చేయాలని ఎంపీపీ సూది రెడ్డి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం క్లస్టర్ అధికారులు పంచాయతీ కార్యదర్శులతో రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కృష్ణా జలాలు, ప్రతి గ్రామానికి వచ్చే విధంగా ఆర్డబ్ల్యూఎస్ అధికారులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే మహేష్, తహసిల్దార్ ఎల్ వెంకటేశ్వరరావు, ఎంపీ ఓ సుధాకర్, పంచాయతీరాజ్ ఏఈ పాలమోహన్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ అరుణ్, వ్యవసాయ అధికారి గిరి పసాద్, పశువైద్యాధికారులు ఆంగోతు రవి జ్యోష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-నాంపల్లి

మండలంలోని స్వాములవారి లింగోటం గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్త జింకల జంగయ్య తల్లి సత్తమ్మ సోమవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న గ్రామ మాజీ సర్పంచ్ అంగిరేకుల పాండు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు..

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
మంగళవారం | మార్చి 05. 2024 | www.navatelangana.com

డెక్కన్ సిమెంట్స్‌లో భద్రతా వారోత్సవాలు



నవతెలంగాణ-పాలకీడు

మండలంలోని భవానిపురం డక్కన్ సిమెంట్స్ కర్మాగారంలో 53వ జాతీయ భద్రత వారోత్సవాలను యజమాన్యం ఘనంగా నిర్వహించింది. సంస్థ వైస్ ప్రెసిడెంట్, సేఫ్టీ కమిటీ ప్రెసిడెంట్, సీజీఎం నాగమల్లేశ్వరరావులు కార్యక్రమాన్ని ప్రారంభించి, సిబ్బందికి సూచనలు సలహాలు ఇచ్చారు. పని ప్రదేశంలో భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఆధునిక టెక్నాలజీని ఉపయోగించుకొని ప్రమాద రహితంగా ఉత్పత్తిని కొనసాగించాలని కార్మికులకు సూచించారు. పరిశ్రమ ప్రాంగణంలో రహదారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. సేఫ్టీ నిబంధనలను పాటించడం ప్రతి కార్మికుడు ప్రథమ కర్తవ్యం గా ఉండాలన్నారు. ఈ సందర్భంగా జాతీయ గీతాలాపన చేస్తూ, కార్మికులు భద్రత అంశాల పై ప్రతిజ్ఞ చేశారు. కార్మిక సోదరులకు యజమాన్యం మిఠాయిలు పంపిణీ చేసి భద్రత వారోత్సవాల శుభాకాంక్షలు తెలపడంతో, కర్మాగారంలో సందడి వాతావరణం నెలకొంది.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా వైద్యాధికారి డాక్టర్ కోటాచలం, వెంకటరమణ



నవతెలంగాణ-అర్వపల్లి

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోటాచలం, పల్స్‌పోలియో వ్యాధినిరోధక టీకాల అధికారి డాక్టర్ వెంకటరమణ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పల్స్‌పోలియో కార్యక్రమం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎంత మంది పిల్లలకు వ్యాక్సిన్ వేసి ఆన్‌లైన్ చేశారా లేదా అని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మణిదీప్ ,సిహెచ్‌ఓ చరణ్ వీరయ్య , ఫార్మసిస్ట్ మాదివి పాల్గొన్నారు.

భూ సమస్యలపై సత్వరమే స్పందించాలి

- ప్రజా పాలన దరఖాస్తుల పరిశీలనపై వేగం పెంచండి
- జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

జిల్లాలో భూసమస్యల పై సంబంధిత అధికారులు సత్వరమే స్పందించాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరమంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌లతో కలసి పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి దృష్ట్యా గ్రామాలు, పట్టణాల్లో నీటి ఎద్దడి రాకుండా సంబంధిత అధికారులు నిరంతరం క్షేత్ర స్థాయి పర్యటనలు చేయాలని సూచించారు. ముఖ్యంగా గ్రామాల్లో జాబ్ కార్డ్ ఉన్న కూలీలకు ఉపాధి హామీ ద్వారా ఉపాధి పనులు కల్పించాలని సూచించారు. ప్రజాపాలన సేవ కేంద్రాల్లో దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ వేగవంతం చేయాలని ఆ దిశగా ప్రత్యేకాధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలని సూచించారు.అదేవిధంగా జిల్లాలో వచ్చే లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో స్వీప్ కార్యక్రమాలు నియోజక వర్గాల వారీగా చేపట్టాలని , గత శాసన సభ ఎన్నికల్లో నియమించిన నోడల్ అధికారులు, సెక్టార్ అధికారులు ఎంతో నిబద్ధతతో పని చేసారని వచ్చే లోక్ సభ ఎన్నికలలో అదేతరహ అధికారులు తమకు కేటాయించే విధులు సమర్థవంతంగా చేపట్టాలని అన్నారు. జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ప్రజావాణిలో వివిధ భూ సమస్యలపై 92 దరఖాస్తులు అందాయని అలాగే ఇతర శాఖల నుండి 39 మొత్తం 131 దరఖాస్తులు అందాయని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ అప్పారావు, డిఆర్డీఓ మధుసూదన్ రాజు, డి.ఎఫ్.ఓ సతీష్ కుమార్, డీపీఓ సురేష్ కుమార్, డీఏఓ శ్రీధర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, అర్జీదారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సాగర్ ఎడమకాలువకు నీటిని విడుదల చేయాలి: జూలకంటి



నవతెలుగాణ-మఠంపల్లి

సాగర్ ఎడమ కాలువకు నీటిని విడుదల చేసి ఎండిపోతున్న పొలాలను ఆదుకోవాలని మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రానికి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు చింత శేషగిరి రాజు సతీమణి చింతా లక్ష్మమ్మ గుండెపోటుతో మరణించగా ఆమె భౌతికకాయాన్ని ఆయన సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నీటి సమస్యతో బాధపడుతున్న రైతులు చేతికి వచ్చిన పంట కళ్ళముందే ఎండిపోయి పశువులకు ఆహారంగా మారుతుంటే రైతులు దిగులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జోక్యం చేసుకొని వెంటనే నీటిని విడుదల చేయించి రైతులను ఆదుకోవాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు భూక్య పాండు నాయక్, మండల కార్యదర్శి మాలోత్ బాలు నాయక్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీలం శ్రీను, హుజూర్నగర్ మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్, మండల కమిటీ సభ్యులు సయ్యద్ రస్ మియా వెంకట్ రెడ్డి, పొదిల రవి,కంటూ కోటయ్య, పొడి శెట్టి రాము, గుర్రం లింగమ్మ చల్ల లింగయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

డీఎస్సీ నోటిఫికేషన్‌లో స్కూల్ అసిస్టెంట్ పోస్టులు పెంచాలి

- 24 వేల మెగా డీఎస్సీ వేయాలి
- నిరుద్యోగ విద్యార్థుల డిమాండ్



నవతెలంగాణ-సూర్యాపేట

డీఎస్సీ నోటిఫికేషన్ లో స్కూల్ అసిస్టెంట్ పోస్ట్ లను పెంచి మెగా డీఎస్సీని వేయాలని నిరుద్యోగ విద్యార్థులు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక గ్రంథాలయం ఎదుట నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పలువురు నిరుద్యోగులు మాట్లాడారు. ఇటీవల తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన డీఎస్సీ నోటిఫికేషన్ లో 11,062 అధిక మొత్తం లో సెకండరీ గ్రేడ్ టీచర్స్ ఉన్నాయని స్కూల్ అసిస్టెంట్ మాత్రం 2629 పోస్టులు మాత్రం ఉండడం చాలా బాధాకరం అన్నారు. పైగా స్కూల్ అసిస్టెంట్ అభ్యర్థులు సెకండరీ గ్రేడ్ పోస్టులకి అర్హత లేకపోవడం ఇంకా దారుణం అని ఆవేదన వ్యక్తంచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రాక ముందు మెగా డీఎస్సీ హామీ ఇచ్చి దాన్ని వేయకుండా మినీ డీఎస్సీ వేసి చేతులు దులుపుకుందని విమర్శించారు. మెగా డీఎస్సీ ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.లేని పక్షంలో రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రభుత్వానికి బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శతకోటి పర్శురామ్, ఎడ్ల. మహేష్, పిల్లి శ్రీనివాస్, సందీప్,శేఖర్, రమణ, సంధ్య, సుమలత, స్వప్న, వెంకన్న సైదులు, శ్రవణ్, రమాదేవి, శ్రీదేవి, మాలతీ, జానయ్య, హారిక, రాధిక, కవిత, లింగయ్య, నజీర్ తదితర నిరుద్యోగులు పాల్గొన్నారు.

హమాలీ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యాక్షుడు శీలం శ్రీను



నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

దేశ వ్యాప్తంగా ఎగుమతి, దిగుమతి చేస్తున్న హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటుచేయాలనీ, ఏండ్ల తరబడి అనేక పోరాటాలు చేసినా అధికారములో ఉన్న పాలకులు సమస్యని పెడచెవిన పెట్టుతున్నారని సీఐటీయూ జిల్లా ఉపాధ్యాక్షుడు శీలం శ్రీను తెలిపారు. సోమవారం సీఐటీయూ కార్యాలయంలో జరిగిన హమాలీ వర్కర్స్ గ్రామపంచాయతీ కార్మికులు, స్వీపర్లు, బిల్డింగ్ కార్మికుల సమావేశంలో సీఐటీయూ మండల కన్వీనర్‌ను ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి సంఘం జిల్లా ఉపాధ్యాక్షుడు శ్రీలం శ్రీను అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ ఎగుమతి, దిగుమతి చేస్తున్న అన్ని రంగాల హమాలీ కార్మికుల వల్ల ప్రభుత్వానికి వ్యాపార సంస్థలకు కోట్లలో లాభాలు తీస్తున్నారని, ఎగుమతి, దిగుమతి ఒక్కరోజూ చేయకుంటే ఈ వ్యవస్థ ఎక్కడికెక్కడ వ్యవస్థ స్తంభించి పోతుంది... జీవన విధానమే అతులంకుతులం అవుతుందని శ్రీను తెలిపారు. భవన నిర్మాణ రంగం కార్మికులు పోరాడి సంక్షేమ బోర్డును సాధించుకున్నారని, కానీ హమాలీలకు సంక్షేమ బోర్డ్ ఏర్పాటు చేయాలన్న బాధ్యతలను మోడీ ప్రభుత్వం విస్మరించిందని, అంతేకాకుండా కార్పోరేట్ కంపెనీలకు లాభాలు తెచ్చే లేబర్ కోడ్‌లను కోట్లాది మంది కార్మికులను కడుపు కొట్టి ఉన్న 29 చట్టాలను కుదించారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ బండి గోపి, నాగరాజు, పంగా నరసరావు, వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య వెంకన్న సిద్దెం సైదులు, నరేష్ పాల్గొన్నారు.

మున్సిపల్ వైస్ చైర్మెన్ దంపతులకు సన్మానం




నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని 3వ వార్డు కౌన్సిలర్ కోతి సంపత్ రెడ్డి వైస్ చైర్మెన్‌గా ఇటీవల ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సోమవారం కోతి సంపత్ రెడ్డి దంపతులను అవార్డు సభ్యులు ఘనంగా సన్మానించారు. సంపత్ రెడ్డి మాట్లాడుతూ తనకు సన్మానం చేసినా వార్డ్ సభ్యులు మరియు పట్టణ ప్రజలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తాను కౌన్సిలర్‌గా ఎన్నికైనప్పటి నుండి మూడవ వార్డులో నెలకొన్న సమస్యలపై దృష్టి సారించి వాటి పరిష్కారం దిశగా నిరంతరం కృషి చేశానన్నారు వార్డులో మంచినీరు రోడ్లు డ్రైనేజీ వంటి సౌకర్యాలను అభివృద్ధి చేశానన్నారు ఇకముందు కూడా పట్టణ సమస్యలతో పాటు వార్డులో మిగిలి ఉన్న సమస్యల పరిష్కారం కోసం మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మరియు వార్డ్ ప్రజల సహకారంతో పూర్తి స్థాయిలో పరిష్కరిస్తానన్నారు ఈ సందర్భంగా పలువురు వార్డ్ ప్రజలు మాట్లాడుతూ ఏ చిన్న సమస్య ఉన్నప్పటికీ సంపత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లయితే తన శాయశక్తుల ప్రయత్నం చేస్తూ వార్డు ప్రజల అభిమానాన్ని పొందుతున్నాడని సంపత్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు

ఉపాధి కూలీలకు పనులు కల్పించాలి

- వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు



నవతెలంగాణ-మునగాల

ఉపాధి హామీ కూలీలకు పనులు కల్పించే విధంగా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు డిమాడ్ చేశారు. సోమవారం తిమ్మారెడ్డి గూడెంలో వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. నాగార్జున సాగర్ ఆయకట్టు పరిధిలో కూడా కూలీలకు పనులు దొరకడం లేదన్నారు. సాగర్ జలాలు రాకపోవడంతో వ్యవసాయ కూలీలు పనులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. కూలీలను ఆదుకునేం దుకు ప్రభుత్వం నాగార్జునసాగర్ ఆ యకట్టు పరిధిలోని గ్రామాలలో ఉపాధి హామీ పనులు కల్పించాలని సూచించారు. సాగర్ ఎడమ కాల్వకు నీటి విడుదల లేకపోవడంతో బోర్లు, బావులకింద నామ మాత్రంగానే వరి పంటను సాగు చేశారని గుర్తుచేశారు. వ్యవసాయంపై ఆధారపడిన వ్యవసాయ కార్మికులు వ్యవసాయ పనులు లేక దుర్భర జీవితాలు గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కూలీలను ఆదుకునేందుకు ప్రభుత్వం ప్రతి కుటుంబానికి 200 రోజులు ఉపాధి పనులు కల్పించి కూలీలను ఆదుకోవాలన్నారు. ఆయకట్టు పరిధిలో అనేక గ్రామాలలో త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉందని ప్రభుత్వం వెంటనే సాగర్ జలాల ద్వారా నీటిని విడుదల చేసి లిఫ్టుల ద్వారా చెరువులు కుంటల ను నింపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షు లుమేదరమెట్ల వెంకటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పులుసు సత్యం, సోమపంగు జానయ్య, ఆరే రామకృష్టారెడ్డి, జంపాల స్వరాజ్యం, రావులపెంట వెంకన్న, కేవీపీఎస్ జిల్లా నాయకులు నందిగామ సైదులు పాల్గొన్నారు.

మహిళపై హత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తి ఇంటిముందు నిరసన



నవతెలంగాణ-కోదాడరూరల్

తనపై హత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తి ఇంటిముందు బైఠాయించి ఓ మహిళ నిరసన తెలియజేసిన ఘటన మండల పరిధిలోని ఎర్రవరం గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని యర్రవరం గ్రామంలో నివాసముంటున్న వివాహిత మహిళ కళావతి పొదుపు సంఘంలో లీడర్ గా పనిచేస్తూ గత సంవత్సరం పొదుపు పైసలను బ్యాంకులో డిపాజిట్ చేసి తిరుగు ప్రయాణమై ఎర్రవరం వెళ్లేందుకు ఆటో కోసం నిల్చున్న కళావతి నీ అదే గ్రామంలో ఇంటి ఎదురుగా ఉంటున్న రోజారావు తన ద్విచక్ర వాహనంపై ఎక్కించుకొని గుర్తుతెలియని ప్రదేశానికి తీసుకువెళ్లి తలపై రాయితో మోది హత్యాయత్నానికి ప్రయత్నించాడు. రక్తం మడుగులో ఉన్న కళావతిని గుర్తుతెలియని వ్యక్తులు ఆస్పత్రిలో చేర్పించగా తన పిల్లలను సైతం గుర్తుపట్టలేని స్థితిలో కళావతి తలకు బలమైన గాయమై 40 నుండి 50 కుట్లు పడి మతిస్థిమితం లేని పరిస్థితుల్లో ఉండగా విషయం తెలుసుకున్న గ్రామంలోని పెద్దమనుషులు రోజారావును నిలదీయడంతో విషయం బయటపడి పెద్ద మనుషులలో వైద్య ఖర్చుల నిమిత్తం ఒప్పందం చేసుకున్న విధంగా కొన్ని లక్షల రూపాయలకు బాండ్ రూపంలో రాయించుకున్నారు. రాయించుకున్న బాండ్ ప్రకారం పైసలు ఇవ్వమని బాధితురాలు అడుగుతుండగా నిర్లక్ష్యంతో మీకు పైసలు ఇవ్వను ఏమి చేసుకుంటారో చేసుకోండి అని చేతులెత్తేసి పెద్దమనుషులపై కేసులు బనాయించడంతో బాధితురాలు చేసేది ఏమీ లేక సోమవారం తన ముగ్గురు పిల్లలతో కలిసి ఇంటి ముందు టెంటు వేసి తమకు న్యాయం జరగాలంటూ నిరసన తెలిపింది. విషయం తెలుసుకున్న కోదాడ రూరల్ పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని సర్ది చెప్పడంతో టెంట్ తీసిన బాధిత కుటుంబ సభ్యులు.. బాధితురాలు కళావతికి ముగ్గురి పిల్లల్లో అంగ వైకల్యంతో జన్మించిన తన కూతురు పెద్ద సమస్య కావడంతో తమకు పోలీస్ స్టేషన్లో న్యాయం జరగడంలేదని మీడియా ముందుకు తన పిల్లలతో సహా వచ్చి కంటతడి పెట్టుకునీ ఆవేదన వ్యక్తం చేసింది.

మైలవరపు వెంకన్న మరణం ఉపాధ్యాయ ఉద్యమానికి తీరని లోటు

- సీఐటీయూ జిల్లా కార్యదర్శినెమ్మాది వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-సూర్యాపేట

టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి మైలారపు వెంకన్న మృతి ఉపాధ్యాయ ఉద్యమానికి తీరనిలోటని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ వైద్యశాలలోని మార్చురీ లో ఉన్న వెంకన్న భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఉపాధ్యాయ సమస్యలపై ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అద్వర్యంలో ఉద్యమానికి నాయకత్వం వహించి పోరు బాటలో ముందు ఉండేవాడన్నారు. వామపక్ష అభ్యుదయ భావాలు కలిగి తరగతి గదులలో దేశ భవిష్యత్ దాగి ఉందని నమ్మి ఐక్యత పోరాటాన్ని ఎంచుకునిటీఎస్ యూటీఎఫ్‌లోచేరి ముందు బాగాన ఉండే వారని కొనియాడారు.మంగళవారం జరిగే అంత్యక్రియలకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలువెల్లి నర్సిరెడ్డి, యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిహెచ్ రాములు లు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. నివాళు లర్పించిన వారిలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి,యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సొంబాబు, అనీల్ కుమార్ , మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్,రిటైర్డ్ పిడి వీరన్న, సయ్యద్, పీఆర్టీయూ జిల్లా నాయకులు సత్యనారాయణ, డీవైఎఫ్ఐ రాష్ట్ర నాయకులు జే నర్సింహా,వివిధ ప్రజా సంఘాల నాయకులు ఖమ్మంపాటి అంతయ్య,రాము తదితరులు ఉన్నారు.

బీసీ ఫెడరేషన్ కులాల సమితి నియోజకవర్గ అధ్యక్షునిగా ఉపేందర్

నవతెలంగాణ-తిరుమలగిరి

మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన కొత్తపల్లి ఉపేందర్‌ను బీసీ ఫెడరేషన్ కులాల సమితి తుం గతుర్తి నియోజకవర్గ అధ్యక్షునిగా ఎన్నికైనట్లు తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాల సమితి రాష్ట్ర కోశాధికారి పసుపులేటి కరుణాకర్ తెలిపారు. సోమవారం హైదరాబాదులో జరిగిన ఆ సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కొత్తపల్లి ఉపేందర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని బీసీ ఫెడరేషన్ కులాల అభివృద్ధి కోసం నిరంతరం పోరాడుతానని తెలిపారు. తనను తుంగతుర్తి నియోజకవర్గం అధ్యక్షునిగా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు బెల్లపు దుర్గారావు, ప్రధాన కార్యదర్శి కీర్తి యుగేందర్, కోశాధికారి పసుపులేటి కరుణాకర్, సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు నవీన్ కుమార్ రాష్ట్ర నాయకులకు, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజా పాలన సేవా కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-నేరేడుచర్ల

మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా పాలన సేవ కేంద్రంను ఎంపీడీవో సోమ సుందర్ రెడ్డి సోమ వారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారంటీల అమలులో భాగంగా గృహ జ్యోతి,మహాలక్ష్మి పథకాల ధరఖాస్తులలో ఏవైనా తప్పులుంటే ప్రజాపాలన సేవ కేంద్రంలో సరి చేసుకోవచ్చన్నారు.ఈ పథకానికి సంబంధించి ఇంకా ఎవరైనా దరఖాస్తు చేయకపోతే మళ్లీ కొత్తగా దరఖాస్తు చేసుకోవడానికి ప్రజాపాలన సేవ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపివో విజయకుమారి, సూపరెంటెంట్ విజయ నిర్మల, సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, కంప్యూటర్ ఆపరేటర్ సంధ్యారాణీ, తదితరులు పాల్గొన్నారు.

మునగాల జెడ్పీటీసీగా దేశిరెడ్డి జ్యోతి



నవతెలంగాణ-మునగాల

మునగాల జెడ్పీటీసీగా సీపీఐ(ఎం)కి చెందిన దేశిరెడ్డి జ్యోతి గెలుపొందినట్లు కోర్టు తీర్పు ఇచ్చినట్లు ఆ పార్టీ సీనియర్ నాయకులు బుర్రి శ్రీరాములు తెలిపారు. ఈ మేరకు సోమవారం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. 1995 మే 31 తరువాత ముగ్గురు పిల్లలు ఉండి పోటీ చేయకూ డదని అది చట్ట విరుద్ధమన్నారు. 2019లో జరిగిన జెడ్పీటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సీపీఐ(ఎం) అభ్యర్థిగా దేశిరెడ్డి జ్యోతి పోటీ చేశారు. టిఆర్ఎస్ పార్టీ నుంచి తమ సమీప ప్రత్యర్థిగా నల్లపాటి ప్రమీల పోటీచేసి గెలుపొందారు. ముగ్గురు పిల్లలు కలిగి న ప్రమీల గెలుపు చెల్లదంటూ కోర్టు తీర్పు చెప్పినట్లు తెలిపారు. ఈ విషయమై సీపీఐ(ఎం) అభ్యర్థి జ్యోతి అదే సంవత్సరం హుజూర్నగర్ సీనియర్ సివిల్ కోర్టును ఆశ్రయించిందన్నారు. ముగ్గురు పిల్లలకు సంబంధించి పత్రాలను కోర్టులో అందించారు. సాక్షులను కూడా కోర్టు విచారించిందన్నారు. తెలంగాణ పంచాయతీరాజ్ 2018 చట్టప్రకారం 1995 మే 31 తర్వాత ముగ్గురు పిల్ల లు ఉండి పోటీ చేయుట చట్ట విరుద్ధ మని ఆ గెలుపు చెల్లదని హుజూర్ న గర్ సీనియర్ సివిల్ కోర్టు తీర్పునిచ్చింది. అట్టి తీర్పు కాపీల ప్రతులను కలెక్టర్ కు, సీఈఓ కు ఇవ్వగా వారు వాటిని పరిశీలించి నల్లపాటి ప్రమీలపై అనర్హత వేటువేసి దేశిరెడ్డి జ్యోతి మునగాల జడ్పీటీసీగా అధికారికంగా ప్రకటించి నట్లు చెప్పారు. ఈ సమావేశంలో సిపిఐఎం మండల కార్యదర్శి చందా చంద్రయ్య బచ్చలకూర స్వరాజ్యం, దేశిరెడ్డి స్టాలిన్ రెడ్డి, దేశిరెడ్డి జ్యోతి, మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-నేరేడుచర్ల

మండలంలోని కల్లూరు గ్రామంలో సీసీ రోడ్డు పనులను సోమవారం జెడ్పీటీసీ రాపోలు నరసయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ నీటిపారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో ఉపాధి హామీ ద్వారా 30 లక్షలతో సీసీ రోడ్లుపనులను ప్రారంభించినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొనతం చిన్న వెంకటరెడ్డి ,చిల్లేపల్లి సింగిల్ విండో చైర్మెన్ గంగా రంగారెడ్డి, చలసాని శ్రీనివాస్ రావు, కట్ట రామారావు, జ్యోతిబాబు, కొడాలి భాస్కరరావు, శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని కోదాడ రోడ్డులో సోమవారం ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహాన్ని టిడిపి నియోజకవర్గం ఇంచార్జ్ నల్లగొండ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి కొమ్ము గాని వెంకటేశ్వర్లు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోశపతి తమ్మిశెట్టి రాములు గరిడేపల్లి నేరేడుచర్ల చింతలపాలెం మేళ్లచెరువు హుజూర్నగర్ మండలాల అధ్యక్షుడు కీసర నాగయ్య ఇంజమూరి వెంకటయ్య కాసాల కనకరత్నం మేకల రామారావు భూక్య బాలు చల్ల వంశీ గుండు వెంకటేశ్వర్లు తురుక గోపి రామకృష్ణ నాగేశ్వరరావు ఐలా వెంకన్న సైదులు నాయక్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి ఎంపీ టికెట్ చామలకు ఇవ్వాలి

- యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ లింగస్వామి

నవతెలంగాణ-నాగారం

కాంగ్రెస్ భువనగిరి పార్లమెంట్ టికెట్ టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చామల కిరణ్‌కుమార్ రెడ్డికి ఇవ్వాలని నాగారం మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ దాసరి లింగస్వామి యాదవ్ కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానాన్ని కోరారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ చామల కిరణ్ కుమార్ రెడ్డి గడచిన 20 సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొన్నారు. కాంగ్రెస్ నిబద్ధుడిగా నిత్యం ప్రజల్లో వుంటూ ఎవరికి ఎలాంటి సహాయం కోరినా వారికి అండగానిలుస్తున్నారు.ఇలాంటి యువ నాయకుడికి భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకటిస్తే అఖండ విజయం సాధించి ఇక్కడి ప్రజలకు ముఖ్యంగా యువతకు అండగా ఉంటారని అన్నారు.

డీడీలు కట్టిన గొల్ల కురుమలకు నగదు బదిలీ చేయాలి



నవతెలంగాణ-నాగారం

గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన గొర్రెల పంపిణీ పథకంకు డీడీలు కట్టిన గొల్ల కురుమలకు ప్రస్తుత ప్రభుత్వం తక్షణమే నగదును బదిలీ చేయాలని జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షుడు కండెం లింగయ్య అన్నారు నాగారం మండల కేంద్రంలో సోమవారం జీఎంపీఎస్ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం యాదవులను కోటీశ్వరులను చేస్తానని చెప్పి డిడిలను కట్టించుకొని మోసం చేశారని అన్నారు. ఈ సమావేశంలో జీఎంపీఎస్ సభ్యులు కొడారి లింగయ్య కొడారి గట్టయ్య రాములు కన్నెబోయిన కిష్టయ్య కన్నెబోయిన రాజాలు అవిలయ్య కసరబోయిన ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

పల్స్ పోలియో విజయవంతం

నవతెలంగాణ-మోతే

మండలంలో ఆదివారం నిర్వహి ంచిన పల్స్ పోలియో విజయ వంతమైంది మండల వైద్యాధికారి నాగరాజు తెలిపిన వివరాలు ప్రకారం 33 కేంద్రాల్లోసున్నా నుండి ఐదు సంవత్సరాలలోపు 2,247 మంది పిల్లలకు చుక్కలు వేసినట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో పి హెచ్ ఎన్ సీత సూపర్వైజర్ నాయిని శ్రీనివాస్ ఆరోగ్య వైద్య సిబ్బంది జి రాజేందర్ ప్రసాద్ ఎం పద్మ ఎస్ నాగమణి పి విజయ శ్రీ అంగన్వాడి టీచర్లు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

జిల్లా అదనపు కలెక్టర్ సస్పెన్షన్



నవతెలంగాణ-భువనగిరి రూరల్

యాదాద్రి భువనగిరి జిల్లా (రెవిన్యూ) అధనపు కలెక్టర్ భాస్కర్ రావు సస్పెండ్ అయినట్లు ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్ ఉత్తర్వులు జారీ చేశారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో లోక్‌సభ నియోజకవర్గం చేసిన వారిని బదిలీ చేయాలని ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసిందని, భాస్కర్‌రావు భువనగిరి పార్లమెంట్ నియోజవర్గం పరిధిలో 4 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నప్పటికీ.. ఇంకా మూడు సంవత్సరాలు పూర్తి కాలేదని తప్పుడు సమాచారం ఇవ్వడంతో ఎన్నికల కమిషన్ విచారణ జరిపి అతన్ని సస్పెండ్ చేసినట్లు సమాచారం.

కరాటే పోటీల్లో చందన విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-చౌటుప్పల్



తెలంగాణ స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 3వ తేదీన హైదరాబాదులోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో 9వ తెలంగాణ స్టేట్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని చందన స్కూలు విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి పథకాలు సాధించారు. నిహారిక గోల్డ్ మెడల్ సాధించగా, తను బ్రౌన్జ్ మెడల్, జయ సాయిరెడ్డి పథకాలు సాధించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సోమవారం పాఠశాల ఆవరణలో పాఠశాల ప్రిన్సిపాల్ అవ్వారి రామేశ్వరి, కరాటే కోచ్ చంద్రమౌళి, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

- కలెక్టర్ హనుమంతు కే.జెండగే

నవ తెలంగాణ భువనగిరి రూరల్



ప్రజలు అందించిన ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యతనిచ్చి పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టరు హనుమంతు కే జెండగే జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేటు సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుండి 45 ఫిర్యాదులను స్వీకరించారు. వాటిలో రెవిన్యూ శాఖ 34, పోలీసు శాఖ 3, జిల్లా పంచాయితీ అధికారి 2, పౌర సరఫరాలు, మైనారిటీ శాఖ, వెనుకబడిన తరగతుల శాఖ, యాదాద్రి దేవస్థానం, భువనగిరి మున్సిపాలిటీ, నీటి పారుదల శాఖ ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి. అనంతరం ఆయన జిల్లా అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలని అందించే ఫిర్యాదులు, దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి, ఎలాంటి పెండింగ్ లేకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హైదరాబాదు ప్రజాభవన్ నుండి వచ్చే ఫిర్యాదులను కూడా ఎలాంటి జాప్యం లేకుండా సత్వరమే పరిష్కరించాలని, తీసుకున్న చర్యలపై కలెక్టరేటు పరిపాలన అధికారికి నివేదిక అందించాలని, ఆన్లైన్లో నమోదు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జయశ్రీ, జగన్నాధరావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం ఎ కృష్ణన్, కలెక్టరేటు పరిపాలన అధికారి జగన్మోహనప్రసాద్, సూపరింటెండెంట్ రామ్మూర్తి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



వ్యాసరచన పోటీలు

నవతెలంగాణ-భువనగిరి

జిల్లా మహిళా శిశు వికలాంగుల వయోవృద్ధుల శాఖ నుండి జిల్లా మహిళా సాధికరత కేంద్రం వారు భువనగిరి ప్రాజెక్ట్‌లో భువనగిరి శ్రీ లక్ష్మీ నర్సింహ డిగ్రీ పీజీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా ధీనోత్సవం కార్యకలాపాలు బాగంగా 3వ రోజు కళాశాల విద్యార్థులకి డ్రాయింగ్, వ్యాస పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమములో భువనగిరి సీడీపీవో స్వరాజ్యం, జిల్లా మహిళా సదికారత బృందం హర్ష, నికిత, సూపర్‌వైజర్‌లు పద్మ, నర్మద, కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ పాల్గొన్నారు.



మున్సిపాలిటీ సమస్యలు పరిష్కరించాలని ధర్నా

- సీపీఐ(ఎం) జిల్లాకమిటీ సభ్యులు ఎండీ.పాషా ఆధ్వర్యంలో ఆర్డీఓకు వినతి

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం చౌటుప్పల్ ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎండీ.పాష, మున్సిపాలిటీ కార్యదర్శి బండారు నరసింహ మాట్లాడారు. లక్కారం చెరువులోకి బస్వాపురం ప్రాజెక్టు ద్వారా, పిలాయిపల్లి కాలవ ద్వారా గోదావరి జలాలను అందించాలని డిమాండ్ చేశారు. తంగడపల్లి చెరువులోకి చర్లగూడెం ప్రాజెక్టు ద్వారా సాగు, త్రాగు నీరు అందించాలన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని అంగడి స్థలం సర్వే నిర్వహించి హద్దులు ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా గాంధీ పార్కు సర్వే నిర్వహించి పార్కును అభివృద్ధి చేయాలని కోరారు. పట్టణ కేంద్రంలోని మినీ ఇండోర్ స్టేడియం పనులను ప్రారంభించాలన్నారు. మున్సిపల్ కేంద్రంలో అర్హులైన పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. రేషన్ కార్డు లేని అర్హులైన వారందరికీ రేషన్ కార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్డిఓ శేఖర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు బొజ్జ బాలయ్య, దండా అరుణ్ కుమార్, ఆకుల ధర్మయ్య, బత్తుల దాసు, ఉసికాగుల శ్రీనివాస్, భావన్ల పెళ్లి స్వామి, చికూరి ఈదయ్య, కొంగరి కనకయ్య, బొమ్మ కంటి కృష్ణ, దాడి సురేందర్ రెడ్డి, నెల్లికంటి నరసింహ, తూర్పునూరి మల్లేష్ గౌడ్, గుణమోని రాములు, కలకుంట్ల శివశంకర్, బొడ్డు రాజు, చప్పిడి శ్రీనివాస్ రెడ్డి, మాచర్ల వెంకటేశం, బాల్యం ప్రసాద్, వీరమల్ల బిక్షపతి, కంచర్ల స్వామి, ఎస్ కే బాబు, జాజుల బిక్షపతి, ఏనుగుల యాదయ్య పాల్గొన్నారు.

పోలియో చుక్కలపై ఇంటి ఇంటి సర్వే

నవతెలంగాణ-భువనగిరి



భువనగిరి పట్టణంలో 8వ వార్డులో పల్స్ పోలియో చుక్కలు వేయడంలో భాగంగా సోమవారం ఇంటి ఇంటి సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో కౌన్సిలర్ పంగ రెక్క స్వామి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలను వేశారు. ఐదు సంవ్సరాలలోపు చిన్నారులకు కచ్చితంగా పోలియో చుక్కలు వేయించాలి అని తల్లితండ్రులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడికి టీచర్స్ నాగమణి, ఎ.ఎన్.ఎమ్ ప్రేమలత, శోభ, సిస్టర్స్ వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

7న కలెక్టరేట్ ఎదుట సామూహిక నిరసనకు పిలుపు



నవతెలంగాణ-ఆలేరుటౌన్

వక్ఫ్ భూముల పరిరక్షణ కోసం ఈ నెల 7వ తేదీన వక్ఫ్ భూముల పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు సామూహిక నిరసన దీక్షను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా కన్వీనర్ ఎంఎ ఇక్బాల్ పట్టణంలో సోమవారం విలేకరులకు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని వక్ఫ్ భూముల సమస్యలను పరిష్కరించాలని, గ్రామాలలో అన్యాక్రాంతమవుతున్న వందలాది ఎకరాల వక్ఫ్ భూములను కాపాడాలని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న వక్ఫ్ భూములను సర్వే చేసి, హద్దురాళ్ళు ఏర్పాటు చేయాలన్నారు. భూములను కాపాడడంలో నిర్లక్ష్యం వహిస్తున్న రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని వేదిక డిమాండ్ చేస్తుందన్నారు.

వ్యాపారిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

- మున్సిపల్ మాజీ చైర్మెన్ బర్రె జహంగీర్

నవతెలంగాణ-భువనగిరి రూరల్



భువనగిరి మున్సిపల్ పరిధిలో వెంకటేశ్వర స్వామి గుడి నిర్మాణానికి దళితుల సీలింగ్ అసైన్మెంట్ భూములలో నిర్మాణం చేపట్టిన మానపల్లి బంగారం, వజ్రాల వ్యాపారి శ్రీరామారావుపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని మున్సిపల్ మాజీ చైర్మెన్ బర్రె జహంగీర్ డిమాండ్ చేశారు. ఈ సమస్యపై సోమవారం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసి మాట్లాడారు. భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని పగిడిపల్లి గ్రామ పరిధిలో గల సీలింగ్ అసైన్ పట్టా భూములను ధళితులకు పట్టాలు ఇవ్వగా.. హైద్రాబాద్‌కు చెందిన మానెపల్లి వజ్రాల వ్యాపారి శ్రీరామారావు అతని కుమారులు కలిసి దళితులకు అసైన్ చేసిన సీలింగ్ పట్టా భూములపై అధికారుల నుండి ఎటువంటి అనుమతులు లేకుండా గుడి నిర్మాణం చేస్తున్నారన్నారు. దీంతో సీలింగ్ అసైన్మెంట్ పట్టాలు కల్గిన తమకు అన్యాయం జరుగుతుందన్నారు. అంతేగాక ప్రొహిబిషన్ అసైన్ మెంట్ యాక్ట్ ప్రకారం గతంలో దళితుల జీవనోపాధి కోసం సీలింగ్ పట్టాలు మంజూరు చేసిన వారికి విచారణజరిపి న్యాయం చేయాలని కోరారు. సర్వే నెం. 61, 62, 63 (రైల్వే ట్రాక్) ఎంత మేరకు భూమి పోయింది. అదే విధంగా సర్వే నెం. 64, 75, 76, 86, 100,114, 126లో ఎంత ప్రభుత్వ భూములు ఉండెను. ఆ భూములు అన్యాక్రాంతం కాకుండా ప్రతి సర్వే నెంబర్ పైన పేర్కొనబడిన విధంగా సమగ్ర సర్వే జరిపి దళితుల భూములను పరిక్షించాలని దళితుల ఐక్యవేదిక కోరింది. అదే విధంగా గుడి నిర్మాణములో భూములు కోల్పోతున్న దళిత కుటుంబాలకు ప్రస్తుత మార్కెట్ ప్రకారం ధర కట్టించి తమను ఆదుకోవాలని కోరారు.

కలెక్టరేట్ ఎదుట డీవీఆర్ వెంచర్ బాధితుల ధర్నా



నవతెలంగాణ-భువనగిరి రూరల్

భువనగిరి మండలంలోని వడపర్తి గ్రామంలో డివిఆర్ వెంచర్, దయాకర్ రెడ్డి దౌర్జన్యాలు నశించాలని కోరుతూ సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు డివిఆర్ వెంచర్ బాధితులు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు బాధితులు మాట్లాడుతూ 121 మంది బాధితులం, వడపర్తి రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 503, 507, ,509, 510, 521, 522, 523, 524, 530,532, మొదలగు సర్వేనంబర్ లలో మొత్తం 14.20 ఎకరాల భూమి లో ప్లాట్ ని చేసి డి వి ఆర్ రియల్ ఎస్టేట్ కంపెనీ యజమాని వెంకటేశ్వర్లు హైదరాబాద్ నుండి వడపర్తి గ్రామ రెవెన్యూ పరిధిలో ప్లాట్లను మేము రిజిస్ట్రేషన్ చేసుకున్నాము, వెంకటేశ్వర ద్వారా మాకు రిజిస్ట్రేషన్ అయిన భూములను, ఈదులకంటి దయాకర్ రెడ్డి తండ్రి రంగారెడ్డి మర్యాల గ్రామస్తుడు అక్రమంగా దొంగ పట్టా చేయించుకున్నాడు, భూమికి రైతుబంధు కూడా పొందుతున్నాడు, అతను దొంగ పట్టా పొందిన

పాస్ బుక్ సర్వేనెంబర్ టి 30050030689 మేము అతను పట్టా చేసుకున్న విషయం మాకు తెలియదు, మేము ప్లాట్ వద్దకి వెళితే అక్కడ మా ప్లాట్ యొక్క హద్దు రాళ్ళను కూల్చి,మా ప్లాట్ చూడు ఫైన్సింగ్ వేసి ఉన్నది ,ప్లాట్ దగ్గరకి వెళ్ళినప్పుకుండా దయాకర్ రెడ్డి తన అనుచరులతో మా మీదికి దాడులకు దిగుతున్నాడు, సహీం పేరు చెప్పి మమ్మల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నాడు, తేదీ 25-12024 రోజున కూడా మేము మా ప్లాట్ దగ్గరికి వెళ్ళగా మా ప్లాట్ చుట్టూ ఫెన్సింగ్ వేసి ఉన్నది, మేము అక్కడికి వెళ్తే అతను అందుబాటులో లేడనీ, ఈ విషయాన్ని బోనగిరి రూరల్ పోలీస్ స్టేషన్లో , కలెక్టర్ కి డీసీపీ కి మేము ఫిర్యాదు చేయడం జరిగిందనీ, మాకు ఎక్కడ కూడా న్యాయం జరగకపోవడంతో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించినట్లు, అక్రమంగా పట్టా చేయించుకున్న దయాకర్ రెడ్డినీ , డివిఆర్ వెంచర్ యజమాని వెంకటేశ్వరరావు మీద తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయగలరని కోరారు. ఈ కార్యక్రమంలో డివిఆర్ వెంచర్లో ప్లాట్ తీసుకున్న బాధితులు మరియు లంబాడి హక్కుల పోరాట సమితి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్, సంధార్ నాయక్, బాధితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



అధికారుల నిర్లక్ష్యంతో పారిశుద్ధ్యం అస్తవ్యస్తం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మునిసిపాలిటీ నిర్లక్ష్యానికి తోడు, ప్రజల అనాలోచిత నిర్ణయాల వలన పట్టణమంతా ఎటు చూసిన చెత్తాచెదారంతో నిండిపోయి ఉంది. సుభాష్ నగర్ లోని మన గ్రోమోర్ సెంటర్ దగ్గర ఉన్న ఆయిల్ మిల్ వద్ద పారిశుద్ధ్యం లోపించి కుక్కల హడావిడితో చెత్త చెదారం అంతా అల్లకల్లోలంగా మారింది. ఒకవైపు కుక్కలు మరోవైపు పందులు స్వైర విహారం చేస్తున్నాయి. పరిశుద్ధ కార్మికులు ఒకవైపు పని చేస్తుంటే మరోవైపు చెత్త పేరుకు పోతుంది. పట్టణ విస్తృతంగా పెరుగుతున్న నేపథ్యంలో పారిశుద్ధ్య కార్మికుల సంఖ్య పెంచాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. వెంటనే విద్య నిర్మూలన చర్యలు తీసుకోవాలని స్థానిక నాయకులు బందల సుభాష్ మున్సిపల్ అధికారులను, పాలకులను కోరారు.

గుట్టపై మీడియా పాయింట్ ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-భువనగిరిరూరల్



యాదగిరిగుట్ట కొండపైన మీడియా పాయింట్, మీడియా గదులను ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం తెలంగాణ ఫొటో జర్నలిస్ట్ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగేకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గందమల రాజు, ప్రధాన కార్యదర్శి శివ, ఉపాధ్యక్షులు గుజ్జ నరేష్, కోశాధికారి రాజు, సభ్యులు నరసింహ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నవ తెలంగాణ-తుర్కపల్లి

మండలంలోని తిరుమలాపూర్ గ్రామంలో సోమవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో గ్రామానికి చెందిన నాగపురి సత్తయ్య వయస్సు 53 సంవత్సరాలు టీవీఎస్ వెహికల్ పై గ్రామంలోకి వెళ్లి బీసీ కాలనీలోని తన ఇంటికి తిరిగి వస్తున్న క్రమంలో జగదేవ్పూర్ నుండి తుర్కపల్లి వైపు వస్తున్న హెూండా సిటీ అతి వేగంగా వచ్చి వెనక నుండి ఢీకొనడంతో సత్తయ్యకు తలకు ఎడమకాలకు తీవ్ర గాయాలయ్యాయి కారులో ఉన్న ఇద్దరు వ్యక్తులు పరారయ్యారు అది గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తీసుకువెళ్లగా సత్తయ్య మృతి చెందినట్లు డాక్టర్ల నిర్ధారించారు సత్తయ్య కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌కు దరఖాస్తుల ఆహ్వానం

- కలెక్టర్ హనుమంతు కే.జెండగే

నవ తెలంగాణ భువనగిరి రూరల్

జిల్లాలోని గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు హైదరాబాద్ పబ్లిక్ స్కూల్స్ (రామంతపూర్, బేగంపేట) 1వ తరగతి ఇంగ్లీస్ మీడియంలలో ప్రవేశము కోసం అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లుగా జిల్లా కలెక్టర్ హనుమంతు కే జెండగే సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులకు కావలిసిన అర్హతలు పుట్టిన తేదీ:01.06.2017 నుండి 31.05.2018 లోపు జన్మించి ఉండాలని, తల్లిదండ్రుల వార్షిక ఆదాయము రూరల్ వారికి రూ.1.5 లక్షలు, అలాగే అర్బన్ వారికి రూ.2 లక్షలకు మించరాదు. కుల ధృవీకరణ పత్రము సంబందిత తశీల్దార్ ద్వారా జారీ చేయబడి ఉండవలెను. (ఆధార్ మరియు రేషన్ కార్డు జిరాక్స్ కాపీలు జతచేయవలెను). 11 మార్చ్ 2024 లోపు దరఖాస్తు చేసుకోవాలి. మార్చి 14వ తేదీన జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో డ్రా తీయబడును. అర్హులైన విద్యార్థులు దరఖాస్తు ఫారములను జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి యాదాద్రి భువనగిరి కార్యాలయము నుండి ఉచితముగా పొంది పూర్తి వివరములతో చివరి తేది. 11.03.2024 సా.05-00 గంటలలోపు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయంలో 2పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలతో సమర్పించాలి. తదుపరి అందిన దరఖాస్తులు స్వీకరించబడవని తెలిపారు. పూర్తి వివరములకు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయము 7096723285, 9849704132, 8688098359 కి నెంబర్లను సంప్రదించాలని కోరారు.

గత ప్రభుత్వం గంధమల్లను ఆగం చేసింది

- ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-తుర్కపల్లి



గత ప్రభుత్వం గంధమల్లను ఆగం చేసిందని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే ఐలయ్య అన్నారు. సోమవారం మండలం లోని వేల్పుపల్లి, దత్తాయిపల్లీ, ఇబ్రహీంపూర్, కొనాపూర్, వీరారెడ్డిపల్లి, మంచిరోని మామిల్లు, గంధమల్ల గ్రామల్లో జాతీయ ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా మంజూరైన సీసీ రోడ్డులను ప్రారంభించారు. ముందుగా వేల్పుపల్లి గ్రామంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబెడ్కర్ విగ్రహనికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సీసీ రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. గంధమల్ల తన సొంత గ్రామమన్నారు. గంధమల్ల గ్రామానికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకుంటనాని హామీ ఇచ్చారు. గంధమల్ల చెరువును ఒక టీఎంసీ వరకు చెరువును పెద్దగా చేస్తామన్నారు. గ్రామంలో ఒక్క ఇల్లు ఒక ఎకరం భూమి పోకుండా చూసుకునే బాధ్యత తనదని, గంధమల్ల చెరువు కట్టను అభివృద్ధి చేసి పర్యాటక కేంద్రంగా మారుస్తామన్నారు. ఈ ప్రజాపాలన ప్రభుత్వం రాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో 48 గంటల్లో రెండు గ్యారెంటీలను అమలు చేశామన్నారు. ఈనెల 11వ తేదీన ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని కూడా ప్రారంభిస్తామన్నారు.

ఆలేరు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు పురపాలక సంఘం, మున్సిపల్ కౌన్సిల్ సమావేశం కార్యాలయంలో ఆలేరు పట్టణంలో సోమవారం మున్సిపల్ చైర్మన్ వి శంకరయ్య అధ్యక్షతన నిర్వహించారు. వార్డు కౌన్సిలర్లు ,కౌన్సిల్ సభ్యుల సమక్షంలో సిసి రోడ్లు, పైప్లైన్ పనులు, కల్వర్టు నిర్మాణం, పారిశుద్ధ్య కార్మికులకు, వివిధ పనుల కొరకు 20 24 , 25 ఆర్థిక సంవత్సరంలో భాగంగా 442.95 లక్షలు సాధారణ పట్టాన ప్రగతి, 15 ఆర్థిక సంఘం గ్రీన్ బడ్జెట్ నుండి ఖర్చులకు , అభివృద్ధి పనుల కొరకు ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఎం మాధవి, పురపాలక సంఘం కమిషనర్ కే లక్ష్మి, మేనేజర్ శారద, వార్డు కౌన్సిలర్లు, సునీత, దయామని, రాములు,సమంత ,భూపతి, ఆర్ నరసింహులు, నాగలక్ష్మి, శ్రీకాంత్, ఎం సునీత, కౌన్సిల్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి హామీ బిల్లులు విడుదల చేయాలి

నవతెలంగాణ-ఆలేరు టౌన్



ఉపాధి హామీ కూలీలకు పెండింగ్ బిల్లులను విడుదల చేసి పే స్లిప్పులు ఇవ్వాలని, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆలేరు మండలం పటేల్ గూడెం గ్రామంలో సోమవారం పనిచేస్తున్న ఉపాధి కూలీలని, పని ప్రదేశాన్ని పరిశీలించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి సంవత్సరము ఉపాధి హామీ పనికి నిధుల కోత విధిస్తూ, కొత్త ,కొత్త జీవోలను విడుదల చేస్తూ చట్టాన్ని నీరుగాలుస్తున్నారు. వారం వారం చేసిన పని డబ్బులు చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న డబ్బులు చెల్లించక పోవడంతో కూలీలు ఇబ్బంది పడుతున్నారని, పని ప్రదేశం దగ్గర తాగడానికి మంచినీళ్లు, నీడ కోసం టెంటు మెడికల్ కిట్లు, చంటి పిల్లల్ని ఎత్తుకోవడానికి పని మనిషి వంటి సౌకర్యాలు కల్పించలేదన్నారు. సంవత్సరానికి 200 పని దినాలు కల్పించాలని, రోజుకూలి రూ.600 ఇవ్వాలని ప్రమాద బీమా సౌకర్యం రూ.5 లక్షలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు బొమ్మకంటి లక్ష్మీనారాయణ, ఫీల్డ్ అసిస్టెంట్ ఒడుగుల శ్రీనివాస్, బీమగాని లత, బొల్లం విజయ, బాలగోని భారతమ్మ, పిక్కమంగా, నిలిగొండ పూలమ్మ, కాలు అనిత, గౌతమి, సరితమ, పిక్క మమత, బండ వెంకటేష్, బొమ్మ కంటి సత్య, గోసుగంటి భాగ్య, ఎంటిక పద్మ ఉప్పలమ్మ, కవిత, నిలుగొండ మంజుల, లక్ష్మి, కొత్తలత తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులు భద్రతా ప్రమాణాలు పాటించాలి



- దివీస్ వైస్ ప్రెసిడెంట్ ఎస్ రామకృష్ణ

నవతెలంగాణ-చౌటుప్పల్

ఉద్యోగులు క్రమం తప్పకుండా భద్రతా ప్రమాణాలు పాటించాలని దివీస్ పరిశ్రమ వైస్ ప్రెసిడెంట్ ఎస్ రామకృష్ణ అన్నారు. సోమవారం చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెంలోని దివిస్ పరిశ్రమలో 53వ జాతీయ భద్రత వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ రామకృష్ణ జెండా ఆవిష్కరించారు. అనంతరం పరిశ్రమలోని ఉద్యోగులు ప్రతిజ్ఞ చేశారు. దివిస్ భద్రతాధికారి ఎస్ సాంబశివరావు మాట్లాడారు. కంపెనీలో ప్రతి సంవత్సరము భద్రత వ్యవస్థను పటిష్టం చేస్తున్నామన్నారు. ఇందుకోసం ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానం, సుక్షతులైన సిబ్బందితో పర్యవేక్షిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో దివీస్ వైస్ ప్రెసిడెంట్ జి.హేమంత్ కుమార్, పి.శ్రీనివాస్‌రావు, జనరల్ మేనేజర్ పెండ్యాల సుధాకర్, జి. బాలకిషోర్, కంపెనీ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా మల్లికార్జున స్వామి కల్యాణ వేడుకలు

- అన్నదాన కార్యక్రమం నిర్వహించిన మాజీ ఎంపీపీ తోటకూర వెంకటేష్ యాదవ్

నవతెలంగాణ-భువనగిరిరూరల్



మండలంలోని హన్మాపురం గ్రామంలో సోమవారం శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్ని కల్యాణము, శ్రీ భ్రమరాంబ కేతమ్మ సమేత మల్లికార్జున స్వామి కల్యాణ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. తోటకూరి బాలకృష్ణ యాదవ్, తోటకూరి మల్లమ్మల జ్ఞాపకార్థం వారి కుమారుడు, కోడలు మాజీ ఎంపీపీ తోటకూర వెంకటేష్ యాదవ్, తోటకూర విజయలక్ష్మి యాదవ్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మాట్లాడారు. హన్మపురం గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్ని కళ్యాణం, శ్రీ భ్రమరాంబ కేతమ్మ మల్లికార్జున స్వామి వారి కళ్యాణ మహెూత్సవ వేడుకలు ఘనంగా జరిగాయని ప్రతి సంవత్సరం ఈ విధంగానే నిర్వహిస్తున్నారని తెలిపారు. తనకు అన్నదాన కార్యక్రమం చేయడం ఎంతో ఆనందమని, ఆధ్యాత్మిక సేవలో గ్రామస్తుల కోసం తగిన సహకారం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎంపీపీ నారాల నిర్మల వెంకటస్వామి యాదవ్, వైస్ ఎంపీపీ ఏనుగు సంజీవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి, డాక్టర్ ఎర్రబోయిన నర్సింగరావు, ఎర్రబోయిన రాజు, ఎర్రబోయిన రమేష్ యాదవ్, తుమ్మేటి వెంకటేష్ యాదవ్, నాయన గణేష్, రేపాక కృష్ణ యాదవ్, జ్ఞానేశ్వర్ యాదవ్ ఎర్రబోయిన కొండల్ , భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ- భువనగిరి

ఆలేరు మండలం,బాహుపేట గ్రామంలో సోమవారం రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న " మొబైల్ మెడికేర్ యూనిట్ " కార్యక్రమంలో భాగంగా, 60 ఏళ్ల పైబడ్డ పెద్దలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ చల్ల జయశ్రీ వైద్య బృందం సేవలు అందించారు. వైద్య పరీక్షలు నిర్వహించిన 89 మందికి ఉచితంగా మందులు అందజేశారు . ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా కమిటీ వైస్ చైర్మన్ దిడ్డి బాలాజీ,సభ్యులు, ఎస్పీ.ఉపేందర్ రావు, ఎస్పీ.స్పందన, సిస్టర్ వెంకమ్మ,లావణ్య, రేణుక,డివిజన్ కమిటీ సభ్యులు విజయ్ కుమార్,ఇమ్మడి మోహన్ రెడ్డి, పాల్గొన్నారు.

ఆలయ కమిటీ చైర్మెన్‌గా చింతల దేవరాజ్

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంలోని శనిగలగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ కమిటీ అధ్యక్షులు పాలకవర్గ సభ్యులుగా సోమవారం ఎన్నుకున్నారు. ఆలయ కమిటీ అధ్యక్షులుగా చింతల దేవరాజ్ ధర్మకర్తల సభ్యులుగా అంతటి రవి గౌడ్, బోయ వెంకటేష్, వంగాల లింగస్వామి, ఆనగంటి లావణ్య లింగస్వామిలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బోయ దేవేందర్ ఎమ్మార్పీఎస్ నాయకులు బోయ లింగస్వామి పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
మంగళవారం | మార్చి 05 , 2024 | www.navatelangana.com

ఎడమ కాలువకు నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలి

- జాజుల లింగం గౌడ్

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఎడమ కాలువకు నీటిని విడుదల చేసి పంటపొలాలను కాపాడి రైతులను ఆదుకోవాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. నాగర్జున సాగర్ ప్రాజెక్టులోని ఎడమ కాలువ ఆయకట్టు పరిధిలో పంట పొలాలు ఎండిపోతున్న తరుణంలో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని పేర్కొన్నారు. ఆరుగాలం శ్రమించి పంటను కాపాడలేక పోతున్నామనే బాధలో ఉన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ జోక్యం చేసుకుని ఎడమ కాలువకు నీటిని విడుదల చేసి చెరువులు, కుంటలు నింపాలని కోరారు.

రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో ఉచిత కంటి వైద్య శిబిరం

నవతెలంగాణ- నకిరేకల్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘ భవనంలో హైదరాబాద్ వనస్థలిపురం మహాలక్ష్మి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 18 మంది పరీక్షలు చేయించుకున్నారు. మరో ముగ్గురు ఆపరేషన్ నిమిత్తం హైదరాబాద్ వెళ్లారు.ఈ శిబిరంలో ఆ సంఘం అధ్యక్షులు పసలమర్యాదాసు కార్యదర్శి సోమయ్య, ప్రచార కార్యదర్శి శివకోటి ఆంజనేయులు ప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

నిరక్షరాస్య వయోజనులకు విద్యను అందించేందుకు చర్యలు తీసుకోవాలి



- కలెక్టర్ హరిచందన దాసరి

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

తెలంగాణలో న్యూ ఇండియా లిట్రసీ ప్రోగ్రాం కింద నిరక్షరాస్యులైన వయోజనలను గుర్తించి వారికి విద్యను అందించేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన సూచించారు.సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో తెలంగాణలో న్యూ ఇండియా లిట్రసీ కార్యక్రమం పై ఆమె అధికారులతో సమావేశమయ్యారు. మొదటి సంవత్సరం జిల్లాలో నిర్దేశించిన లక్ష్యం మేరకు ఆయా శాఖల ద్వారా చదువు రాని 18 నుండి 35ఏండ్ల మధ్య వయసు ఉన్న వారిని గుర్తించి వారికి ఆన్లైన్ లేదా మొబైల్ ద్వారా విద్యను అందించేందుకు చర్యలు చేపట్టనున్నట్టు తెలిపారు. ముఖ్యంగా మెప్మా , డిఆర్డిఓ తదితర శాఖల ద్వారా చదువురాని వయోజనులను గుర్తించాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, డిఆర్ఓ డి.రాజ్యలక్ష్మి, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలో రైతుకు కష్టం రానివ్వం



- ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి

నవతెలంగాణ -త్రిపురారం

కాంగ్రెస్ పాలనలో రైతుకు కష్టం రానివ్వమని ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఎమ్మెల్యే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. మండల కేంద్రం లో ఉన్న సబ్ స్టేషన్ లో రూ.1కోటి 40 లక్షలతో 5 ఎంపీఏ 33/11 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభించి మాట్లాడారు. రైతులకు ఉచిత విద్యుత్ సరఫరా లో ఎలాంటి అంతరాయం లేకుండా ఉండేందుకే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. అనంతరం కంపాసాగర్. ఆదర్శ పాఠశాల ఆవరణ లో డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్ నిర్మించిన కస్తూర్బా బాలికల పాఠశాల నూతన భవనం ను ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి , రెడ్డీస్ ల్యాబ్ వైస్ చైర్మెన్ నారాయణ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనుముల పాండమ్మ, జస్పీటీసీ భారతి, ఎం ఈ ఓ బాలాజీ నాయక్, బుచ్చి రెడ్డి, బిట్టు రవి, కస్తూర్బా పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు 2 లక్షల లోపు రుణమాఫీ వెంటనే చేయాలి

- వ్యకాస రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య

నవతెలంగాణ-శాలిగౌరారం



కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రెండు లక్షల లోపు రుణమాఫీని వెంటనే చేస్తామని, రైతులకు ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య కోరారు. సోమవారం మండల కేంద్రంలోని బొల్లారం యాదగిరి భవన్లో ఆ సంఘం మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుణమాఫీ తో పాటు కరువుతో పంటలు నష్టపోయిన రైతుల్ని ఆదుకోవాలని కోరారు. అలాగే వ్యవసాయ కార్మికులకు, కనీస వేతనాలు అమలు చేస్తూ ఉచిత బీమా సౌకర్యం కలిపించాలని 1948 కనీస వేతనాలు చట్ట ప్రకారం ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి పెరిగిన ధరలు సామాజిక ఆర్థిక పరిస్థితులు ఆధారంగా కనీస వేతన చట్టాన్ని సవరించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలు చట్టాన్ని సవరించి రోజు కూలి 800 రూపాయలు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక పెట్రోల్ డీజిల్ వంటగ్యాస్ నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయని వీటిని కొని తినలేని పరిస్థితుల్లో వ్యవసాయ కార్మికులు జీవిస్తున్నారని తెలియజేశారు .అర్థాకలితో వ్యవసాయ పేదలు బతుకుతున్నారన్నారు. వంపాబహాబాద్ పట్టణంలో ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న పేదలపై మహిళలపై పోలీసులు లాఠీచార్జి దాడి చేసి గుడిసెలు కూలగొట్టడం మంచినీళ్ల బావులను పూడ్చివేయటం లాంటి చర్యలకు కారణమైన వారిపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు . ఆ సంఘం మండల అధ్యక్షులు లిసిరిపంగి ఆంజనే యులు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్న వెంకులు రైతు సంఘం జిల్లా నాయకులు చలకాని మల్లయ్య సంఘం మండల కార్యదర్శి మక్కా బుచ్చి రాములు నాయకులు, సిర్పంగి రాములు కల్లూరి లింగయ్య. దాసరి దేవా చిత్తం సిహెచ్ యాదయ్య శ్రీనివాసు జగన్‌లి తదితరులు పాల్గొన్నారు.



మాజీ ఎమ్మెల్యే పర్వత్ రెడ్డి వర్ధంతి

నవతెలంగాణ -దేవరకొండ

దేవరకొండ తాలుకా కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, మాజీ ఎమ్మెల్యే పల్లా పర్వత్ రెడ్డి 27వ వర్ధంతి సోమవారం స్థానిక పల్లా పర్వత్ రెడ్డి సీపీఐ భవన్ లో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలపై, రైతాంగ,కార్మికుల సమస్యలపై కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో దేవరకొండ తాలూకాలో అనేక పోరాటాలు చేసి సమస్యలను పరిష్కరించారన్నారు. ఆయన పోరాటాలను, త్యాగాలను నేటి తరం ఆదర్శంగా తీసుకొని ప్రజా సమస్యలపై పోరాడుతూ, వారి ఆశయాలను కొనసాగించాలన్నారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు అధ్యక్షులు ఎండి మైనోద్దీన్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు దేపా సుదర్శన్ రెడ్డి,నూనె రామస్వామి, వలమల్ల ఆంజనేయులు, జూలూరి వెంకట్రాములు, ఎండి మైనోద్దీన్, కిన్నెర యాదయ్య,నీలా వెంకటయ్య,పగిళ్ళ బుచ్చయ్య,కందుకూరి శ్రీను, జూలూరి జ్యోతిబసు,ఎం చంద్రారెడ్డి, లింగంపల్లి వెంకటయ్య,ఎండి జాకీర్, తోటపల్లి నగేష్,రాజమల్లయ్య,ఎస్. పాండు, వి. బక్కయ్య, ఎన్. లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

దైవ చింతనతో మానసిక ప్రశాంతత

- ఎమ్మెల్యే బాలు నాయక్

నవతెలంగాణ-గుడిపల్లి



దైవ చింతనతో మానసిక ప్రశాంతత కల్గుతుందని,ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావన కల్గి ఉండాలని దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ అన్నారు. సోమవారం మండలంలోని కోదండాపురం గ్రామంలో గలశ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రమహెూత్సవం సందర్భంగా ఆలయంలో నాయకులతో కలసి ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ మున్సిపాల్ చైర్మెన్‌ఆలంపల్లి నర్సింహ్మామల్లేపల్లి ఎంపీపీ ధూదిపాళ రేఖా శ్రీధర్ రెడ్డి,పీఏసీఎస్ చైర్మన్లు తేర మణిపాల్ రెడ్డి,ధూదిపాళ వేణుధర్ రెడ్డి,జాల నర్సింహ్మ రెడ్డి,మాజీ ఎంపీపీ తేర సత్యనారాయణ రెడ్డి,ఆలయ కమిటీ చైర్మెన్ జి.వెంకట్ రెడ్డి,ప్రస్తుత,మాజీ ఎంపీటీసీలు,మాజీ సర్పంచులు, నాయకులు ఎల్లయ్య యాదవ్,బోడ్య నాయక్, గోవర్ధన్ రెడ్డి,సతీష్ రెడ్డి,లచ్చిరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- ఎస్సారెస్పీ కాలువల ద్వారా నీటిని 15 రోజులపాటు విడుదల చేయాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు

నవతెలంగాణ-తుంగతుర్తి



రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలనిసీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం మండల పరిధిలోని వెంపటి గ్రామంలో రైతు సంఘం సభ్యత్వ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.ఈ మేరకు ఎస్సారెస్పీ కాలువల ద్వారా వచ్చే నీటిని వారానికి ఒకసారి విడుదల చేయడం ద్వారా చివరి ఆయకట్టుకు నీరు అందక పంట పొలాలు పూర్తిగా ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆత్మకూరు,సూర్యాపేట మండలాలకు నీరు వారం రోజులకు ఒకసారి ఇవ్వటం ద్వారా కాలువలను నమ్ముకొని సాగు చేసిన రైతులు ఎంతో ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.స్థానిక ఎమ్మెల్యే జోక్యం చేసుకొని 15 రోజుల వరకు నీరు విడుదల చేసేలా చూడాలని అన్నారు.భూగర్భ జలాలు ఇంకిపోవడం చేత వచ్చే వేసవిని దృష్టిలో ఉంచుకొని త్రాగునీరుకు ఇబ్బంది కలగకుండా ప్రత్యామ్నాయ పరిస్థితులు ఆలోచించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దండ వెంకట్ రెడ్డి,ఉపాధ్యక్షులు కందాల శంకర్ రెడ్డి,సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బుర్ర శ్రీనివాస్,రైతు సంఘం సహాయ కార్యదర్శి పల్లా సుదర్శన్, ఉప్పలయ్య, విష్ణుమూర్తి, ముత్తయ్య, నాగయ్య, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

అవినీతి అధికారిపై చర్యలు తీసుకోవాలి



- కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన సీపీఐ నాయకులు

నవతెలంగాణ-చండూరు

తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న సైదులు కార్యాలయంలో పని నిమిత్తం వచ్చే ప్రజలు లంచం ఇస్తేనే పనులు చేస్తానంటూ అవినీతి అక్రమాలకు పాల్పడుతు న్నాడంటూ ఆరోపిస్తూ సోమవారం జిల్లా కలెక్టర్ హరిచందనకు ఆ పార్టీ నేతలుఫిర్యాదు చేశారు.అనంతరం ఆ పార్టీ మండల కార్యదర్శి నలపరాజు సతీష్ కుమార్ మాట్లాడుతూ ధరణి లోటుపాట్లను ఆసరాగా తీసుకొని అమాయక రైతుల నుంచి చల్లో డబ్బులు వాసులు చేస్తున్నారని ఆరోపించారు. అవినీతికి పాల్పడుతున్న అధికారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట ఏఐటీయూసీ నాయకులు దోటి వెంకన్న తదితరులు ఉన్నారు.

మంత్రి పొంగులేటికి అల్పాహార విందు

నవ తెలంగాణ -నకిరేకల్



నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం వ్యవసాయ క్షేత్రంలో సోమవారం రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి అల్పాహార విందు ఇచ్చారు. అంతకుముందు పొంగులేటికీ వేముల వీరేశం పూలబొకే అందజేసి స్వాగతించారు. వారి వెంట మాజీ ఎంపీపీ చామల శ్రీనివాస్, బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య, నాయకులు దూదిమెట్ల సత్తయ్య, లింగాల వెంకన్న తదితరులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మృతి

నవతెలంగాణ-చింతపల్లి



రోడ్డు ప్రమాదంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సమ్మిడి పాండురంగారెడ్డి మృతి చెందిన సంఘటన సోమవారం మండలంలో జరిగింది. పోలీసులకు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని కుర్రంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు సమ్మిడి పాండురంగారెడ్డి సోమవారం ఉదయం హైదరాబాద్ బుల్లెట్ వాహనంపై తన స్వగ్రామమైన కురంపల్లి గ్రామానికి వస్తుండగా మల్లెపల్లి నుండి హైదరాబాద్‌కు వెళ్తున్న డీసీఎం వ్యాను చింతపల్లి మండల పరిధిలోని మదనాపురం గ్రామ గేట్ సమీపంలో హైదరాబాదు నుండి ఎదురుగా వస్తున్న బుల్లెట్ డీసీఎం వ్యాన్ బలంగా ఢీకొట్టింది. తలకు బలమైన గాయం తగిలడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కుటుంబ సభ్యులకు సమాచారం అందజేశారు. మృతదేయాన్ని ఎస్సై యాదయ్య ఎస్సై చంద్రారెడ్డి పోస్టుమార్టం నిమిత్తం కోసం దేవరకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. భార్య విజితా రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ యాదయ్య తెలిపారు.

మున్సిపల్ కమిషనర్ ను కలిసిన అంగన్వాడీలు

నవతెలంగాణ-చిట్యాలటౌన్



పట్టణంలోని అంగన్వాడీ టీచర్లు మున్సిపాలిటీ కమిషనర్ వీరేందర్‌ను సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్స్ రోజా, పారిజాతల ఆధ్వర్యంలో వారు కమిషనర్‌ను శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు దాడి అరుణ, దాచేపల్లి జ్యోతి, అపర్ణ, బుజ్జమ్మ, సిహెచ్ శోభారాణి కే కృష్ణవేణి పాల్గొన్నారు.

ఎయిడ్స్ రహిత సమాజా నిర్మాణానికి కృషి..

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



నెహ్రూ యువ కేంద్రం నల్గొండ, ఉమ్మడి నల్లగొండకి చెందిన తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్ర సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఎస్వి డిగ్రీ కాలేజీ సెమినార్ హాల్ లో ఎయిడ్స్ పై యువతకు అవగాహనా కల్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడారు.యువత ఇలాంటి అవగాహనా సదస్సులను ఉపయోగించు కోవాలన్నారు.. యువత తమ తమ గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర నియంత్ర సంఘం ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ సుధాకర్, సంపతయ్య లైంగిక వ్యాధులు, ఎయిడ్స్ పై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు వ్యాస రచన, డ్రాయింగ్, క్విజ్ పోటీలు నిర్వహించి మొదటి, ద్వితీయ, తృతీయ నగదు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ సదస్సులో ఉమ్మడి జిల్లా ఎన్ వై కే యువజన అధికారి ప్రవీణ్, కొండ నాయక్, వలంటీర్ మణికంఠ, మధు,కళాశాల ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్, నవీన్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



నవ తెలంగాణ -నకిరేకల్

నిరుద్యోగ యువత కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డీఎస్సీ నోటిఫికేషన్ 1162 పోస్టులను విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక మెయిన్ సెంటర్లో ఆయన చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ జిల్లా సంయుక్త కార్యదర్శి బొడ్డు నాగరాజు ముదిరాజ్ మాట్లాడుతూ గత పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్ కూడా వెయ్యలేదన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన 100 రోజుల్లోనే డీఎస్సీ నోటిఫికేషన్, ఆరు గ్యారెంటీలలో నాలుగు గ్యారంటీలు అమలు చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు యానాల శ్రీనివాస్ రెడ్డి, ఎండి అబ్దుల్ మజీద్, వంటపాక వెంకటేష్, గాదగోని అంజయ్య, గోగి కార్ పరమేష్, రాజశేఖర్, తలారి దేవి మూరుసు శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

రజాకార్ సినిమా దర్శకుడుని కలిసిన చిన్ననాటి మిత్రులు



నవతెలంగాన-చిట్యాలటౌన్

రజాకార్ సినిమా దర్శకుడు చిట్యాల పట్టణానికి చెందిన మాజీ ప్రజాశక్తి విలేకరి యాట సత్యనారాయణను ఆయన చిన్ననాటి స్నేహితులు హైదరాబాద్‌లో కలిసి సన్మానం చేసి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ కోసం ఈ ప్రాంత ప్రజలు రజాకార్లను ఎదురించి పోరాడి రజాకార్లను తరుమికొట్టిన చరిత్ర చారిత్రాత్మకమని ఆ సినిమా ను తీసినందుకు అభినందించారు. సత్యనారాయణను కలిసిన వారిలో చిన్న నాటి స్నేహితులు పోలిశెట్టి రాజు, దౌలతాబాద్ వాసుదేవ శర్మ, జడల చిన్న మల్లయ్య, జెల్లా రమేష్,ప్రావీన,లత,శ్రీదేవి,శోభ, విజయసారధి, రాధ,లక్ష్మీ,మల్లేష్,రామకృష్ణ, అమరెందర్ రెడ్డి, వెంకన్న తదితరులు ఉన్నారు.

ఎంపిడిఓ ను సన్మానించిన వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం ట్రస్ట్ బోర్డు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



నూతనంగా నార్కట్‌పల్లి మండల అభివృద్ధి అధికారిగా బాధ్యతలు చేపట్టిన ఉమేష్‌ని మండల కేంద్రంలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయ బోర్డు సభ్యులు సోమవారం ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ అంకితభావంతో విధులు నిర్వహించి అటు పాలకుల నుండి ఇటు ప్రజల నుండి మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సూది రెడ్డి నరేందర్ రెడ్డి దేవాలయవ్యవస్థాపకులు పెందోట సోము చైర్మన్ చోల్లేటి బ్రహ్మాచారి చైర్ చైర్మన్ రమేష్ ప్రధాన కార్యదర్శి చోల్లేటి, ఆర్థిక కార్యదర్శి. శ్రీనివాస్, గడగోదు సత్యనారాయన, అర్చకులు ఉత్తర పల్లి నర్సింహచార్యులు, దేవాలయ అర్చకులు అనంతచార్యులు ధర్మకర్తలు, పాల్గొన్నారు



చల్లూరు శివాలయ ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-రాజాపేట

మండల పరిధిలోని చల్లూరు గ్రామంలో శివాలయం వద్ద శివరాత్రి రోజున జరిగే శ్రీశ్రీ శివశంకర పార్వతి పరమేశ్వర 16వ, కళ్యాణ మహెూత్సవం ఉత్సవాలు ఉన్నందున ఉత్సవ కమిటీ సోమవారం వాల్ పోస్టర్స్ అవిష్కరణ చేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఆవరణలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ వంచ వీరా రెడ్డి , కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బింగి కరుణాకర్, మాజీ పాల సంఘం అధ్యక్షులు గంగురాజు రెడ్డి,గౌడ సంఘం మండల ప్రధాన కార్యదర్శి బత్తిని సత్యనారాయణ, బిల్ల లాలయ్య,, ధర్మ తిరుపతిరెడ్డి ,గంగు రాజిరెడ్డి ,గంగు బుచ్చిరెడ్డి, గణపురం శ్రీకాంత్ , తుమ్మేటి ఉపేందర్ కొండాపాక మధు లక్ష్మణ్, గుమ్మల ప్రభాకర్, వల్లూరు స్వామి కాకారం వంశి ,కోట పవన్ లు ఆలయ అర్చకులు శంకు భద్రప్ప పోస్టర్ ఆవిష్కరణలో పాల్గొన్నారు.

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ ఉపకులపతికి ప్రత్యేకాధికారిగా ఆచార్య కొప్పుల అంజిరెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఉపకులపతికి ప్రత్యేక అధికారిగా అర్థశాస్త్ర ఆచార్యులు కొప్పుల అంజిరెడ్డిని నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఏడాది కాలం పాటు ప్రత్యేక అధికారిగా ఆచార్య అంజిరెడ్డి సేవలు అందించనున్నారు. సోషల్ సైన్సెస్ డీన్ గా, ఆడిట్ సెల్ డైరెక్టర్ గాను బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఆచార్య అంజిరెడ్డి, సౌమ్యుడు, మృదుస్వభావి ని ఉప కులపతికి ప్రత్యేక అధికారిగా నియమించటం పట్ల సహ అధ్యాపకులు విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తనపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఉత్సవ కమిటీ చైర్మెన్‌గా నరసింహ



నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామంలో గల శ్రీ శంభు లింగేశ్వర స్వామి దేవాలయం ఉత్సవ కమిటీని సోమవారం దేవాదాయ కమిషనర్ వి అనిల్ కుమార్ ప్రకటించారు. ఈ కమిటీకి చైర్మన్‌గా అరూరి.నర్సింహ, కమిటీ సభ్యులుగా జంజిరాల మల్లయ్య ,కోరగోని చంద్రకళ, సుర్కంటి పద్మా రెడ్డి, దొండ యాదయ్య లను నియమిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
మంగళవారం | మార్చి 05, 2024 | www.navatelangana.com

గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి రిమాండ్



నవతెలంగాణ- చిట్యాల టౌన్

మండలంలోని పెద్ద కాపర్తి గ్రామంలో రాపోలు రాజు గంజాయి ఉన్నదని సమాచారం మేరకు ఎస్సై సైదా బాబు పోలీసు సిబ్బందితో కలిసి ఆదివారం రాజు ఇంటిని సోదా చేశారు. అతని వద్ద 60 గ్రాములు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అతని విచారించగా గ్రామంలోని యువకులకు అమ్మటానికి తీసుకువచ్చానని ఒప్పుకోవడంతో కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపినట్లు ఎస్సై సైదా బాబు తెలిపారు. గతంలో ఇతనిపై చత్తీస్ గఢ్ రాష్ట్రంలోని సుకుమా జిల్లాలో గంజాయి కేసు ఉన్నట్లు ఎస్సై తెలిపారు.

ఐఐహెచ్‌టీ మంజూరు శుభసూచకం

- పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కట్కం వెంకటేశం



నవతెలంగాణ-రాజపేట

కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి జాతీయ చేనేత సాంకేతిక సంస్థ ఐఐహెచ్‌టీ (ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హాండ్లూమ్ టెక్నాలజీ) కాలేజీ మంజూరు చేయడం శుభ సూచకమని తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు, యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కట్కం వెంకటేశం హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం రాజాపేట మండలం రఘునాథపురంలో ఆయన విలేఖరులతో మాట్లాడారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం చేనేత వస్త్రాలపై జీఎస్టీ పన్నును ఎత్తివేయాలని, రాష్ట్రంలో చేనేత కార్మికులు తయారు చేస్తున్న వస్త్రాలను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసి చౌక దుకాణాల ద్వారా ప్రజలకు అందించాలని కోరారు.

సత్వర న్యాయం జరిగే విధంగా పనిచేయాలి

- అడిషనల్ ఎస్పీ రాములు నాయక్

నవతెలంగాణ- నల్లగొండ టౌన్

పోలీస్ అధికారులు బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పనిచేయాలని అడిషనల్ ఎస్పీ రాములు నాయక్ అన్నారు. ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 41 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భూ సమస్యలు,వృద్దులు, భార్య భర్తల మధ్య విభేదాలు,



ఫైనాన్స్ సమస్యల పైన ఫిర్యాదులు వచ్చినట్టు తెలిపారు. బాధితుల ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తూ తగు చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు.

వడ్డీ లేని రుణాలు ఇచ్చి... ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి

- ప్రతి సంవత్సరం నూతన కమిటీలను ఏర్పాటు చేయాలి
- ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

పొదుపు సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని, ప్రతి మహిళకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి డిమాండ్ చేశారు. సోమవారం ఐద్వా ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ హరిచందనా దాసరికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రభావతి మాట్లాడుతూ ఇటీవల నల్లగొండ జిల్లా వ్యాప్తంగా అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో సమగ్ర సర్వే నిర్వహించడం జరిగిందని, ఈ సర్వే ఆధారంగా మహిళలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. నేటికీ పావలా వడ్డీ రుణాలు అందడం లేదని, బ్యాంక్ లు అధిక వడ్డీ లు వసూలు చేస్తున్నారని, సంఘం గ్రూపు లోను కోసం బ్యాంకులకు వెళ్ళగా



లక్ష కు పైగా బలవంతంగా డిపాజిట్లు పెట్టుకుంటున్నారని తెలిపారు. బ్యాంక్ లు వడ్డీ ఇవ్వడం లేదు. ఇది ఎక్కడా లేని విధంగా నల్గొండ జిల్లాలో బ్యాంకర్స్ అమలు చేస్తున్నాయని అన్నారు. మహిళా పొదుపు సంఘం సభ్యురాలు మరణిస్తే లోను మాఫీ చేయాలని, మహిళా సభ్యురాలు పిల్లలకు స్కాలర్షిప్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అభయ హస్తం డబ్బులు జిల్లాలో ఇంకా పెండింగ్ లో ఉన్నాయని 2018 నవంబర్ వరకు ఇచ్చారని అందులో ఎస్సీ, ఎస్టీ సంఘాలకు 2021 వరకు ఇచ్చారన్నారు. మిగతావారికి వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి సంవత్సరం సంఘ బంధం నూతన కమిటీల ఎన్నిక జరగాలని కానీ జరగడం లేదని అన్నారు. సంఘ బంధం గ్రామ కమిటీలకు భవనాలను నిర్మించి ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి, రాష్ట్ర కమిటీ సభ్యులు కొండ అనురాధ, జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ, జిల్లా సహాయ కార్యదర్శులు చనగాని నాగమణి, భూతం అరుణకుమారి, పాదూరి గోవర్ధన, కారంపాడి ధనలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

పట్టుదలతో చదివి ఆదర్శంగా నిలవాలి

- ఎంఈఓ బాలు నాయక్



నవతెలంగాణ-పెద్దవూర

విద్యార్థులు పట్టుదలతో చదివి అందరికి ఆదర్శంగా నిలవాలని మండలం విద్యాధికారి బాలునాయక్ అన్నారు.సోమవారం మండలం లోని పోతునూరు ప్రాదమికోన్నత పాఠశాలలో జరిగిన స్వయం స్వపరి పాలన దినోత్సవం కార్యక్రమానికిహాజరయ్యారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా, వ్యవహరించారు. ప్రధానమంత్రిగా గౌతమ్, ఎంపీగా మానస, విద్యాశాఖ మంత్రిగా కావ్య,ఎమ్మెల్యేగా రక్షిత, కలెక్టర్ గా అక్షిత ,డీఈవోగా రూప, ఎంఈఓ గా మనిషా,ఎంపీడీవో గా శ్రీనిధి, విధులను హుషారుగా నిర్వహించారు.ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూ కృషి పట్టుదలతో విద్యార్థులు చదివి సభ్యసమాజానికి మంచి పేరు ప్రఖ్యాతి ని తీసుకరావాలని తెలిపారు. అనంతరం ప్రతిభ చూపిన టువంటి విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సక్ర నాయక్, ఉపాధ్యాయులు ధర్మారెడ్డి, గోవర్ధన్, అనిల్, శేఖర్, అనూష, వాణి, లావణ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజా పాలన సేవా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి



- ఎంపీడీవో చక్రాల సంతోష్ కుమార్

నవతెలంగాణ-చివ్వేంల

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన 6 గ్యారంటీల అమలులోని గృహజ్యోతి, మహాలక్ష్మి పథకాల కోసం వివరాల సవరణలకు దరఖాస్తు ,నూతన అభయహస్తం దరఖాస్తు స్వీకరణలకు ప్రజా పాలన సేవా కేంద్రాన్ని మండల ప్రజా పరిషత్ చివ్వెంలలో ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో చక్రాల సంతోష్ కుమార్ తెలిపారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా సూచించారు.ఈ కార్యక్రమం లో సీనియర్ అసిస్టెంట్ శ్రీధర్ నాయుడు , జూనియర్ అసిస్టెంట్ దిలీప్, టైపిస్ట్ మల్లేష్, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

స్వస్తిక్ గార్డెన్ అండ్ ఫంక్షన్ హాల్ ప్రారంభం

నవతెలంగాణ-మోతే



మండల కేంద్రంలో వైయస్ రెడ్డి గార్డెన్ అండ్ ఫంక్షన్ హాల్‌ను ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి సోమవారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పల్లెల్లో ప్రజలకు అనుకూలంగా ఫంక్షన్ హాల్ నిర్మించడం అభినందనీయమన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముప్పా నీ ఆశ శ్రీకాంత్ రెడ్డి జడ్పిటిసి పందిళ్ళపల్లి పుల్లారావు మండల పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మసుదన్ రెడ్డి సర్పంచి మెట్టు అలివేలు నారాయణరెడ్డి రాంపురం తండా సర్పంచి ఆంగోత్ నాగు నాయక్ ఫంక్షన్ హాల్ యాజమాని యానాల వినీత జగదీష్ రెడ్డి సామ వెంకట్ రెడ్డి బొడ్డు సాలయ్య ఐతబోయిన వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రజాపాలన హెల్ప్ డెస్క్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నవ తెలంగాణ -కేతపల్లి

మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన హెల్ప్ డెస్క్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ పెరుమాళ్ళ శేఖర్ చెప్పారు. సోమవారం స్థానిక మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో ప్రజా పాలన సేవా కేంద్రంను ప్రారంభించారు. .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహ జ్యోతి ,మహాలక్ష్మి పథకం అమలుగురించి దరఖాస్తులు స్వీకరించనున్నట్టు చెప్పారు. గృహ జ్యోతి యందు జీరో బిల్లు రాణి వాళ్ళ దరఖాస్తులు ఇప్పటివరకు 71 దరఖాస్తులు స్వీకరించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ,ఎంపిడిఓ శ్రీనివాస రావు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ మంత్రి పరామర్శ

నవతెలంగాణ-చివ్వేంల



మండల పరిధిలోని వట్టి ఖమ్మం పహాడ్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ ఎస్సీ డిపార్మెంట్ మండల అధ్యక్షులు చీమ వెంకన్న సతీమణి చీమ ధనమ్మ ఇటీవల మృతిచెందింది. సోమవారం వారి కుటుంబ సభ్యులను సూర్యాపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి పరామర్శించి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధరావత్ వీరన్న నాయక్ ,బిసి డిపార్మెంట్ మండల అధ్యక్షులు యల్కపల్లి వెంకన్న ,రాష్ట్ర ఎస్సీ డిపార్మెంట్ ఉపాధ్యక్షులు చింతమల్ల రమేష్ ,జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ వెన్న మధుకర్ రెడ్డి ,నర్సి రెడ్డి, వీరన్న,గ్రామ శాఖ అధ్యక్షులు గోగుల ఈదయ్య ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు యండి మునీర్ ఖాన్ , వీరబోయిన సైదులు యాదవ్ ,మాజీ ఎంపీటీసీ గోగుల శ్రీను , యండి జహీర్ ఖాన్ ,మట్టపల్లి సైదులు , కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ వీరబోయిన మహేష్ యాదవ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచితంగా బ్యాగులు పంపిణీ

నవతెలంగాణ-చిలుకూరు

మండలంలోని నారాయణపురం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఇన్ఫోసిస్ సాఫ్ట్వేర్ కంపెనీలో ఉద్యోగిగా పనిచేస్తున్న నలబోలు సంజీవరెడ్డి సోమవారం ఉచితంగా బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఎక్కువ శాతం చదువుతున్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల అభివృద్ధికి అవకాశమున్న ప్రతి ఒక్కరు చేయూతను అందించి ముందుకు తీసుకెళ్లాలన్నారు. అనంతరం పాఠశాలలో చదువుతున్న 70 మంది విద్యార్థిని విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేసిన నల్లబోలు సంజీవరెడ్డిని పాఠశాల యజమాన్యం ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తమనబోయిన శంకర్ గ్రామ కార్యదర్శి సౌరిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎలగొండ శ్రీనివాస్ ఉపాధ్యాయులు శ్రీనివాస్, శివరాం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ కౌన్సిలర్లు

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నందికొండ మున్సిపాలిటీ లోని బీఆర్ఎస్‌రే చెందిన 1వవార్డు కౌన్సిలర్ రమావత్ మంగత నాయక్, 3వ వార్డు కౌన్సిలర్ శిరీష మోహన్ నాయక్ తో పాటు 500మంది కార్యకర్తలు సోమవారం కాంగ్రెస్ మాజీ సీఎల్పీ నేత జానారెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. వీరికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.దీనితో త్వరలో జరగబోయే నందికొండ మున్సిపాలిటీ చైర్మెన్ పదవి కాంగ్రెస్ పార్టీ కి మార్గం సుగమమైంది.ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు శంకర్ నాయక్,మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి,కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ, ఏబిఎస్ సాగర్ పట్టణ అధ్యక్షుడు మోహన్ నాయక్,తుమ్మలపల్లి రంగారెడ్డి,ఉగారాల శ్రీనివాస్,చిన్ని,జంగయ్య మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మెన్

నవతెలంగాణ-పెద్దవూర

నల్లగొండ జిల్లా, నాగార్జునసాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలం సంగారం గ్రామంలోని తరి ఈదమ్మ, సూరయ్య ల స్వగృహం నందు సోమవారం జరిగిన వివాహ వేడుకలకు బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మెన్ పాండు రంగారెడ్డి హాజరై నూతన వధూవరులు తరి నరేందర్ -పుష్పలత ను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో వీరితో బాటు తిరుమలగిరి సాగర్ మండలం వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి, నెల్లికల్లు మాజీ సర్పంచ్ జనార్దన్ రెడ్డి, పెద్దవూర మాజీ సర్పంచ్ నడ్డి లింగయ్య, షేక్ ముస్తాఫ, గౌరు శ్రీనాథ్,కూన్ రెడ్డి సంతోష్ రెడ్డి, గడ్డం సజ్జన్,గజ్జల శివానంద రెడ్డి,ఇస్రం లింగస్వామి,అనుముల కోటేష్, పాతనబోయిన కోటేష్, మల్లికార్జునచారి, రమేష్ చారి బీరెల్లి శ్రీధర్ రెడ్డి,కొడుమూరు నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శివరాత్రికి ఆలయం ముస్తాబు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ఈ నెల 8వ తేదీన జరిగే మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని పార్వతి భీమ లింగేశ్వర స్వామి ఆలయాన్ని అలంకరిస్తున్నట్టు, ఏర్పాట్లను పూర్తి చేసినట్లు శివాలయం చైర్మెన్ బెల్లంకొండ అమర్ గౌడ్ తెలిపారు. సోమవారం జరిగిన శివాలయం కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని దేవస్థానానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తరత్తకుండా మందస్తుగా ఏర్పాటు చేస్తున్నామన్నారు. 8వ తేదీ ఉదయం నాలుగు గంటల నుండి స్వామివారికి అభిషేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం కళ్యాణం జరుగుతుందన్నారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కొండారెడ్డి ధర్మకర్తలు శీలం సైదులు చికాకోళ్ల శ్రీనివాసాచారి పెద్ది పుష్ప బొప్పని రాజు ఎక్స్ ఆఫీస్ నెంబర్ రెంటాల రవి శర్మ తదితరులు పాల్గొన్నారు.

పులగంబండ తండాలో తాగునీటి ఎద్దడి నివారించాలి

నవతెలంగాణ-నేరేడుచర్ల

మండలంలోని పులగం బండ తండా గ్రామపంచాయతీ పరిధిలోని నాలుగు తండాలలో తీవ్ర మైన తాగునీటి ఎద్దడి నెలకొని ఉన్నదని, నీటి ఎద్దడి నివారణకు తగు చర్యలు చేపట్టాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు అధికారులకు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆయన ఆ పార్టీ బాధ్యు లతో కలిసి పులగం బండ తండాను సందర్శించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ తక్షణమే మండల అధికారులు పులగం బండ తండాను సందర్శించి కొత్తగా బోర్లు వేసి నీళ్ల సమస్య లేకుండా చూడాలన్నారు. సందర్శించిన వారిలో యల్లబోయిన సింహాద్రి పాలక వీడు మండల సిపిఐ కార్యదర్శి ముళ్ల జానయ్య , కత్తి శ్రీనివాసరెడ్డి, రావుల సత్యం మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ లక్ష్మి, చిలక రాజు శ్రీను, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

శివలీలకు సరోజినీ నాయుడు అవార్డు

నవతెలంగాణ-నల్లగొండటౌన్



ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే సందర్భంగా కనగల్లు మండలానికి చెందిన ఆర్ఎంపీ డాక్టర్ సామాజిక సేవకురాలు కంబాల శివలిలా చేసిన సేవలను గుర్తించిమనం ఫౌండేషన్ డాక్టర్ చక్రవర్తి సరోజినీ నాయుడు అవార్డుకు ఎంపిక చేశారు. ఈ అవార్డును రాష్ట్ర రోడ్డు భవనలు, సినీమా టోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేతుల మీదుగా సోమవారం అందుకున్నారు. ఈ సందర్భంగా శివలీల మాట్లాడుతూ చేసిన సేవలను గుర్తించి ఫౌండేషన్ ఈ అవార్డు అందించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా సుశ్రిత గ్రామీణ వైద్యులు శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు.



ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

లోడ్ సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతు సమస్యలు పరిష్కరించేందుకు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నిధులతో మంజూరైన 25 హేచ్పీ ట్రాన్స్‌ఫార్మర్‌ను సోమవారం మహ్మదాబాద్ గ్రామ సమీపంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుత్తా ఉమా రెడ్డి మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఏపూరి సతీష్, మాజీ సర్పంచ్ మల్లేపల్లి సునీత ప్రముఖరెడ్డి, నాయకులు మునగాల రమణ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు నల్లబోథ్ సురేష్ యాదవ్, దంతిక నర్సింహా, మునగల గోవర్ధన్ రెడ్డి, రైతులు బైకని విజయ్, రాసమళ్ళ వీరేషం, నక్క రాములు, గుండమళ్ళ బిక్షపతి, కిష్టయ్య, కిష్టస్వామి, తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

నవతెలంగాణ-వలిగొండ రూరల్

చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఫిబ్రవరి 25వ తేదీన గుర్తు తెలియని వ్యక్తి సుమారుగా 65 నుండి 70 సంవత్సరాల వయస్సు గల వ్యక్తి సుంకిశాల సమీపంలో యాచకునిగా జీవిస్తుండేవాడు. అతనికి దాహం వేయడంతో ఆ గ్రామ సమీపంలోని మెగా గ్యాస్ కంపెనీ పక్కన ఉన్న పొలాల వద్ద పొలానికి మందుకొట్టి పడవేసిన మందు డబ్బాలో మంచి నీళ్లు పట్టుకొని తాగి అస్వస్థతకు గురయ్యాడు. అది గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం అతడిని రామన్నపేట ఏరియా హాస్పిటల్‌కి తరలించారు. మెరుగైన వైద్యం నిమిత్తం అతనిని నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించి సోమవారం మృతి చెందాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహేందర్ లాల్ తెలిపారు.

'మోడీ నేతృత్వంలోనే అభివృద్ధి'

నవతెలంగాణ-ఆలేరుటౌన్

భారత ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలో నిరుపేద ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు అందుతున్నాయని బీజేవైఎమ్ జిల్లా నాయకులు బిరికూరి ప్రదీప్ తెలిపారు. ఆలేరు పట్టణంలో శుక్రవారం మాట్లాడుతూ భువనగిరి బిజెపి పార్లమెంటు అభ్యర్థిగా పేద ప్రజల పక్షపాతి బూర నర్సయ్యగౌడ్‌ను ప్రకటించడం అభినందనీయమన్నారు. భువనగిరి పార్లమెంటు సభ్యులుగా గతంలో అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు చేపట్టిన బూర నర్సయ్య పేదల పక్షపాతిగా నిలిచాడన్నారు. బీజేపీ అభ్యర్థిగా గెలుపొంది అభివృద్ధికి అవకాశం కల్పించిందన్నారు.